# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ బుధవారం | 8 జనవరి 2025 | ■ 11 పేజీలు




4లో

## 'హెచ్ఎంపీవీ' పట్ల అప్రమత్తంగా ఉండాలి

■ కొత్త వైరస్ పట్ల నిర్లక్ష్యం వద్దు ■ గుంపులుగా ఒకే చోట ఉండకూడదు ■ 'కరోనా' జాగ్రత్తలే తీసుకోవాలి

■ వ్యాధి లక్షణాలుంటే వైద్యులను సంప్రదించాలి ■ ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఓటర్ల లెక్క తేలింది. ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం - 2025లో భాగంగా ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాల్లోని ఓటర్ల తుది జాబితాను ఆయా జిల్లాల ఎన్నికల అధికారులు(కలెక్టర్లు) ప్రకటించారు. ఈ ప్రకారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా 23,25, 517 మంది ఓటర్లున్నారు. ఇందులో పురుషులు 11,37, 514 మంది, మహిళలు 11,87,865 మంది, ఇతరులు 138 మంది ఉన్నారు. పురుష ఓటర్లతో పోల్చితే మహిళా ఓటర్ల సంఖ్యనే ఉమ్మడి జిల్లాలో ఎక్కువగా ఉంది. 50,351 మంది మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు. నియోజకవర్గాల వారీగా పరిశీలిస్తే మంచిర్యాల నియోజకవర్గంలో అత్యధిక ఓటర్లుండగా బెల్లంపల్లిలో అత్యల్ప ఓటర్లు ఉన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలే కీలకం కానున్నారు. పల్లె పోరులో అభ్యర్థుల గెలుపోటములను నిర్ణయించడంలో మహిళా ఓటర్లే నిర్ణయాత్మకమైన పాత్ర పోషించనున్నారు. సంక్రాంతి పండుగ తర్వాత ఏ క్షణంలోనైనా స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకావశం ఉన్నట్లు తెలుస్తోంది.

■ ఉమ్మడి జిల్లాలో మొత్తం ఓటర్ల సంఖ్య 23,25,517 మంది

■ పురుషులతో పోల్చితే మహిళలే అధికం

■ నియోజకవర్గాల వారీగా టాప్‌లో మంచిర్యాల.. చివరన బెల్లంపల్లి

■ తుది జాబితా ప్రకటించిన అధికారులు

■ నాలుగు జిల్లాల్లోనూ మహిళలే ఆధిక్యం

■ సంక్రాంతి పండగా తర్వతా నోటీఫికేషన్‌కు అవకాశం

### ఉమ్మడి జిల్లా ఓటర్లు 23,25,517

# మహిళలే కీలకం..




6లో

## నిర్మల్‌లో నుమాయిష్
## సందడే.. సందడి

■ 3వ రోజు పండుగ వాతావరణంలో నిర్మల్ ఉత్సవాలు

■ హాజరైన మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, తదితరులు..

■ నిర్మల్ ఉత్సవాలను మరొక రోజు పొడిగిస్తున్నట్లు ప్రకటించిన నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ - 8లో



మూడురోజులుగా చారిత్రక, సాంస్కృతిక కళావైభవాన్ని చాటుతున్న నిర్మల్ ఉత్సవాలకు భారీగా స్పందన వస్తోంది. జిల్లా ప్రజల కోరిక మేరకు వేడుకలను మరోరోజు పొడిగిస్తున్నట్లు కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రకటించారు. ఈ వేడుకలు బుధవారం రాత్రి వరకు ఉంటాయని, జిల్లావాసులందరూ ఇందులో భాగస్వాములు కావాలని ఆమె కోరారు. జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నిర్వహిస్తున్న సంబురాల్లో భాగంగా మంగళవారం రోజంతా స్టాళ్లు కొనసాగాయి. సాయంత్రం సాంస్కృతిక, చారిత్రక కార్యక్రమాలు అలరించాయి.

### ఉచిత విద్యుత్ కోసం
## బెల్లంపల్లిలో లొల్లి

- రిటైర్డ్ కార్మిక కుటుంబాల ఆందోళన
- సింగరేణి యాజమాన్య వైఖరిని నిరసిస్తూ రాస్తారోకో
- ఉచిత విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్



వివరాలు 3లో

### ఐక్యమత్యంతో
## పని చేయాలి

■ కష్టపడి పనిచేసిన వారికే పార్టీలో గుర్తింపు

■ గ్రూపు తగాదాలను పక్కనపెట్టి పార్టీ బలోపేతం కోసం పని చేయాలి

■ టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్

■ కష్టపడ్డ ప్రతీ కార్యకర్తకు, నాయకులకు గుర్తింపు

■ వేంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు -11లో





### ఆదిలాబాద్ డీఈఓ
## ప్రణీతకు గుండెపోటు



■ పరామర్శించిన కలెక్టర్ రాజర్షి షా

■ మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచన

### అభివృద్ధి పనులకు..
## నిధులు కేటాయించండి

11లో

జిల్లా అభివృద్ధికి రూ.125 కోట్ల నిధులు కేటాయించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాదరావు ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందించారు. మాజీ ఎంపీ సోయం బాపూ రావు, ఆత్రం సక్కుతో కలిసి మంగళవారం హైదరాబాద్‌లోని సీఎం నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. జంగుబాయి ఉత్సవాలకు నిధులు కేటాయించాలని వెడ్మ బొజ్జు కోరారు. టైగర్ జోన్‌లో అటవీ అధికారులు చెక్ పోస్టుల వద్ద రాత్రి వాహనాలను నిలిపివేయడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన సీఎం దృష్టికి తీసుకెళ్లారు.






## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా
# లాభాపేక్ష లేకుండా సంక్షేమ సేవలు
### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ కుమార్ దీపక్

**మంచిర్యాల, జనవరి 7 (ప్రభాత సమాచారం)**
ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా ఎలాంటి లాభాపేక్ష లేకుండా ప్రజా సంక్షేమం కోసం సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం మంచిర్యాల పట్టణంలోని చున్నంబట్టివాడలో గల ఆనంద నిలయంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో జిల్లాలోని రెడ్ క్రాస్ సొసైటీకి అందించిన బ్లడ్ డొనేషన్ క్యాంపర్ వాహనాన్ని ఐ.ఓ.సి.ఎల్. డి.జి.ఎం. కైలాష్ కాంత్, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్రెడ్డి లతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇండియన్ రెడ్క్రాస్ సొసైటీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో గత 15 సంవత్సరాలుగా సేవలు అందించడం జరుగుతుందని, జిల్లాలోని డయాలసిస్, సికిల్సెల్, తలసేమియా వ్యాధిగ్రస్తులు, గర్భిణులు, ప్రమాదాలలో గాయపడిన వారికి అత్యవసర సమయాలలో రెడ్ క్రాస్ సొసైటీ రక్తదాన శిబిరం నుండి రక్తాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో వైద్య రంగాన్ని అభివృద్ధి చేయడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం జరుగుతుందని, త్వరలోనే సేవలు అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటామని, వీటితో పాటు లక్సెట్టిపేట మండల కేంద్రంలో 100 పడకలతో సామాజిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. సొసైటీ ఆధ్వర్యంలో 3 నెలలకు ఒకసారి రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఐ.ఓ.సి.ఎల్. రాష్ట్ర ఈ.డి. ఎస్.హెచ్.బి. అనిల్ కుమార్ సహకారంతో సి.ఎస్.ఆర్. నిధుల నుండి రెడ్ క్రాస్ సొసైటీ రక్త నిధి కేంద్రానికి 50 లక్షల రూపాయల విలువ గల బ్లడ్ డొనేషన్ క్యాంపర్ బొలెరో వాహనం, ఆటోమేటెడ్ ఎలిసా ప్రాసెసర్, రీడర్, బ్లడ్ కలెక్షన్ మానిటర్, బ్లడ్ ట్యూబ్ సీలర్, బ్లడ్ స్టోరేజ్ రిఫ్రిజిరేటర్లను అందించడం అభినందనీయమని తెలిపారు. అనంతరం రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో స్వయం ఉపాధి పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఐ.ఓ.సి.ఎల్. డి.జి.ఎం. మాట్లాడుతూ ఒక్క మంచిర్యాలలోనే కాకుండా మరో 5 జిల్లా ప్రాంతాలలో సి.ఎస్.ఆర్. నిధుల నుండి తలసేమియా, సికిల్ సెల్ వ్యాధి నిర్మూలన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ.ఓ.సి.ఎల్. రామగుండం ఇన్చార్జ్ ఆసిఫ్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందూరి మహేందర్, రాష్ట్ర కమిటీ సభ్యులు మధుసూదన్రెడ్డి, కోశాధికారి సత్యపాల్రెడ్డి, కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## క్షుద్ర పూజల కలకలం



**బెల్లంపల్లి, జనవరి 7 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో క్షుద్ర పూజలు కలకలం రేపాయి. బెల్లంపల్లి పట్టణం కన్నాలబస్తీలో ఓ ఇంటి ముందు క్షుద్ర పూజల ఘటన మంగళవారం చోటు చేసుకుంది. మారుపాక శ్రీనివాస్ ఇంటి ముందు క్షుద్ర పూజలు చేసిన ముగ్గులు వెలిశాయి. తెల్లవారు ఇంటి నుంచి బయటికి వచ్చేసరికి ఇంటి ముందు వెలసిన క్షుద్ర పూజల ముగ్గులను చూసి శ్రీనివాస్ కుటుంబ సభ్యులు కంగుతిన్నారు. గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి దర్వాజ ముందే క్షుద్రపూజలు చేయడం ఇది గిట్టని వారి పనేనని శ్రీనివాస్ కుటుంబ సభ్యులు వాపోయారు. స్థానికంగా ఈ క్షుద్ర పూజల వ్యవహారం చర్చనీయాంశమైంది. ఇంటి ముందు క్షుద్రపూజలు జరగడంతో భయాందోళనతో మారుపాక శ్రీనివాస్ కుటుంబ సభ్యులతో ఇంటికి తాళం వేసి వెళ్లిపోయారు. క్షుద్ర పూజలకు పాల్పడిన గుర్తు తెలియని వ్యక్తుల పట్ల బస్తీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. క్షుద్ర పూజలు కార్మిక క్షేత్రంలో తీవ్ర భయాందోళనలు రేకెత్తిస్తున్నాయి. గతంలో కూడా ఇదే మాదిరి కన్నాల బస్తీలో క్షుద్ర పూజలు చేసిన వైనాన్ని కాలనీవాసులు గుర్తు చేసుకొని చర్చించుకుంటున్నారు. మళ్లీ అదే తరహాలో క్షుద్ర పూజలు కాలనీలో ప్రత్యక్షం కావడంతో బస్తీ వాసులు హడలెత్తిపోతున్నారు. పాత కక్షల నేపథ్యంలోనే ఈ క్షుద్ర పూజల పనని బస్తీ ప్రజలు చర్చించుకుంటున్నారు. శ్రీనివాస్ ఇంటి ముందు వెలసిన క్షుద్ర పూజల ముగ్గులను చూడడానికి ప్రజలు ఆసక్తి కనబరిచారు. ఇలా ఇంటి ముందు క్షుద్రపూజలు చేపించడం తగదని బస్తీవాసులు మాట్లాడుకోవడం కనిపించింది.

## రైతుల ఖాతాలలో 131 కోట్ల 24 లక్షల రూపాయలు జమ
### అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్



**మంచిర్యాల, జనవరి 7 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో 317 వరి ధాన్యం కొనుగోలు ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి 131 కోట్ల 24 లక్షల రూపాయల నగదు సంబంధిత రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ప్రతిపాదించిన 326 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇప్పటి వరకు 317 కొనుగోలు కేంద్రాల ద్వారా 93 వేల 852 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా ఇందులో 37 వేల 614 మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యం ఉందని, సంబంధిత 9 వేల 789 మంది రైతుల ఖాతాలలో 131 కోట్ల 24 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 26 రైస్ మిల్లులకు సిఎంఆర్ అనుమతులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని 271 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు లక్ష్యం పూర్తి చేసి మూసి వేయడం జరిగిందని తెలిపారు.

## కరెంట్ కోసం బెల్లంపల్లిలో రాస్తారోకో



**బెల్లంపల్లి, జనవరి 7 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో సింగరేణి సింగరేణి క్వార్టర్లకు యాజమాన్యం విద్యుత్ తొలగింపుపై లొల్లి పుట్టింది. ఉచితంగా కరెంట్ సరఫరా చేయాలని సింగరేణి రిటైర్డ్ కార్మికులు, ప్రజలు ఆందోళన బాట పట్టారు. పట్టణంలోని కన్నాల బస్తీ, టేకుల బస్తీ, ఇతర బస్తి ప్రజలు మంగళవారం మార్కెట్ రోడ్ వద్ద ఆందోళనకు దిగారు. రోడ్డుపై బైఠాయించి ఉచితంగా విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి అప్పగించిన సింగరేణి క్వార్టర్లకు యజమాన్యం విద్యుత్ నిలిపివేసిన నేపథ్యంలో బాధిత బస్తీల ప్రజలు, యువకులు పలువురు నాయకులు ఒకటై యజమాన్యం వైఖరిని నిరసిస్తూ రాస్తారోకో చేపట్టారు. సింగరేణి అధికారులు తీరుపై మండిపడ్డారు. తన ఉద్యోగ జీవితకాలం సింగరేణి అభివృద్ధి కోసం పాటుపడిన రిటైర్డ్ కార్మిక కుటుంబాలకు యజమాన్యం విద్యుత్ నిలిపివేయడం అమానుషమని మాజీ కౌన్సిలర్ పొట్ల సురేష్, కాంగ్రెస్ ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ సంఘం నాయకులు అమానుల్లా ఖాన్, కాంగ్రెస్ మైనారిటీ పట్టణ అధ్యక్షుడు గౌస్ విమర్శించారు. సింగరేణి క్వార్టర్లకు తొలగించిన విద్యుత్తును పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఉచితంగా 200 యూనిట్ల పవర్ అందించాలని కోరారు. రిటైర్డ్ కార్మికుల పట్ల మానవత్వంతో వ్యవహరించాలన్నారు. ఇంతకాలం సింగరేణి సంస్థకు చేసిన సేవలను యజమాన్యం పరిగణలోకి తీసుకోవాలన్నారు. కార్మికుల ఇండ్లకు కరెంటు తొలగింపు పై ప్రజా ప్రతినిధులు, కార్మిక సంఘాల నాయకులు స్పందించాలని డిమాండ్ చేశారు. బేషరతుగా కరెంటు తొలగించిన ఇండ్లకు వెంటనే ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. విద్యుత్ కటింగ్ ఉపసంహరించుకోవాలని కోరారు. వెంటనే ఎమ్మెల్యే గడ్డం వినోద్ జోక్యం చేసుకొని విద్యుత్ పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని కోరారు. లేనియెడల దశలవారీగా అన్ని బస్తీల ప్రజలు ఒక్కటై బలమైన ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తొంగల మల్లేష్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ఆకుల సత్యనారాయణ, రిటైర్డ్ కార్మికులు కే మల్లయ్య, ఎం జగన్, లింగయ్య, పి మల్లక్క, ఏ స్వప్న, బి రాజేశ్వరి, జి రామ్నాథ్ పాల్గొన్నారు.



## మినీ ట్యాంక్ బండ్ ఏర్పాటు చేయాలి

**రామకృష్ణాపూర్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**
క్యాతనపల్లి పురపాలకం ఐదవ వార్డు అమరవాది గ్రామంలోని చెరువును సుందరీకరించి, నడక మార్గం ఏర్పాటు, బతుకమ్మ ఘాటును నిర్మించాలని వార్డు కౌన్సిలర్ జీలకర మహేష్ సోమవారం పుర కార్యాలయంలో చైర్మన్ కళకు, కమిషనర్ రాజుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ అమరవాది చెరువు పై మినీ ట్యాంక్ బండ్, బతుకమ్మ ఘాటు ఏర్పాటు చేస్తే ఉపయోగపడుతుందని అన్నారు.

## ఆ దారం అమ్మితే జైలుకే..

**లోకేశ్వరం, జనవరి 7 (ప్రభాత సమాచారం)**
రాబోయే సంక్రాంతి సందర్భంగా జిల్లాలో చిన్నపిల్లలు, పెద్దలు సరదా కోసం ఎగరవేసే పతంగులకు నైలాన్, సింథటిక్తో తయారు చేసినా చైనా మంజా వాడటం నిషేధమని లోకేశ్వరం ఎస్సై అశోక్ తెలిపారు. చైనా మాంజా విక్రయాలు, వినియోగాల పైన ప్రత్యేక దృష్టి పెట్టారని, ఎవరైనా నిలవ ఉంచిన, తయారుచేసినా, అమ్మడానికి ఎవ్వరైనా ప్రోత్సహించినా, వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. మంగళవారం లోకేశ్వరం మండల కేంద్రంలోని పలు దుకాణాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలిపటాలు ఎగర వేసేందుకు చాలా మంది చైనా మాంజా వినియోగించేందుకు ఉత్సాహం చూపుతారని, అది వాడడం వల్ల మనుషులతో పాటు పక్షులకు, పశువులకు ప్రమాదం ఉందని దాని వాడకం వల్ల కలిగే అనర్థాలను దుకాణదారులకు వివరించారు. విక్రయించినా, వినియోగించినా, రవాణా చేసినా చర్యలు తప్పవని అలాంటి వారి సమాచారాన్ని 8712659541 నంబర్కు సమాచారం ఇవ్వాలన్నారు.



## ప్రతిభకు అరుదైన పురస్కారం

**రామకృష్ణాపూర్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**
రామకృష్ణాపూర్ వాసి పొన్నాల సాగర్ కు కల్చరల్ ఆక్టివిటీస్ లో అరుదైన పురస్కారం వరించింది. హైదరాబాద్ మహా నగరంలో సోమవారం గాడ్ సన్ హోలీ స్పిరిట్ థియోలాజికల్ అకాడమీ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ న్యూయార్క్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టాలెంట్ పోటీల్లో రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన సాగర్ పాటలను సైతం ఫ్లూట్ మాదిరిగా తన పెదవులతో ఏకధాటిగా సుమారు ఒక గంట పాటు వాయించారు. ఈ మేరకు గాడ్ సన్ హోలీ స్పిరిట్ థియోలాజికల్ అకాడమీ సాగర్ కు డాక్టరేట్ ను అందించింది. అనంతరం తెలంగాణ రాష్ట్ర మైనారిటీ జనరల్ సెక్రటరీ డాక్టర్. సీహెచ్ అరుణ్ జ్యోతి, డాక్టర్ ఎం.వి ప్రసాద్, సినీ ఆర్టిస్టులు పృథ్వీరాజ్ సాగర్ని సన్మానించారు.



# పేదింటి ఆడపడుచులకు వరం కల్యాణ లక్ష్మి

## చెక్కులను పంపిణీ చేసిన ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్



**కుభీర్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**
ముధోల్ నియోజక వర్గ ప్రజలకు అండగా ఉండేందుకు కృషి చేస్తానని ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన కుభీర్ తహసీల్దార్ కార్యాలయంలో ఆయా గ్రామాలకు చెందిన పేదింటి ఆడపడుచులకు ప్రభుత్వం మంజూరు చేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కు లను మండల నాయకులతో కలిసి మండలంలో ఆయా గ్రామాలకు చెందిన 76మంది లబ్ధి దారులకు ఒక లక్ష ఒక్క వంద పదహారు రూపాయల చెక్కు లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముధోల్ నియోజక వర్గంలో ఉన్న ప్రతి గ్రామన్ని అభివృద్ధి పరిచేలా కృషి చేస్తానని అన్నారు. అదే విధంగా కుభీర్ నుంచి దార్ కుభీర్ రోడ్డు పనులననాణ్యత తో కూడిన పనులను త్వరగా పూర్తి చేసేలా చూడలని సంబధిత కాంట్రాక్టర్‌కు తెలపడం జరిగింది. అనంతరం ముఖ్య మంత్రి సహాయ నిది కింద మంజూరైనా వివిధ కారణాల వల్ల అనారోగ్యం తో బాధపడుతున్న 26మంది లబ్ధి దారులకు ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ రేకుల గంగా చరణ్ బీజేపీ మండల అధ్యక్షుడు ఏశాల దత్తత్రి మండల నాయకులు గులాబ్ నాయక్, గంగ శేఖర్, దత్తు హరి పటేల్ కాంలేష్, సౌంలీ రమేష్, ఇంచార్జ్ తహసీల్దార్ అశోక్ తాజా మాజీ సర్పంచులు ఎంపీటీసీలు బీజేపీ కార్యకర్తలు ఉన్నారు.



## చైనా మాంజా విక్రయిస్తే ఏడేండ్లు జైలు..

### లక్షేట్టిపేట సీఐ శ్రీనివాస్ హెచ్చరిక

**జన్నారం, జనవరి 7 (ప్రభాత సమాచారం)**
చైనా మాంజాపై రాష్ట్ర ప్రభుత్వం నిషేధం విధించిందని, పర్యా వరణ పరిరక్షణ చట్టం 1986 ప్రకారం అమ్మినా, కొనుగోలు చేసి నా నేరమే అవుతుందని, చైనా మాంజాను అమ్మితే ఏడేండ్లు జైలు శిక్షతో పాటు పది వేల జరిమానా విధించడం జరుగుతుందని లక్షట్ పేట సిఐ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ లక్షేట్టిపేట సర్కిల్‌లోని ఏ షాపులోనైనా చైనా మంజాను విక్రయించరాదని తెలిపారు. నైలాన్, సింతటిక్ దారాలతో తయారు చేసే ఈ చైనా మాంజాలతో పర్యావరణానికి విపత్తు కావడంతో జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు చైనా మాంజా వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, వీటిని ఎట్టి పరిస్థితుల్లో విక్రయించరాదన్నారు. అదే విధంగా ప్రజలు సైతం చైనా మాంజా వినియోగించకుండా డా ఎవరికి హానీ కలగని సాధారణ దారంతో గాలిపటాలను ఎగరవేసుకోవాలన్నారు. ఎవరైనా చైనా మాంజా విక్రయిస్తున్నా, వినియోగిస్తున్నా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సిఐ శ్రీనివాస్ కోరారు. సంక్రాంతి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు.

## ఉదారత చాటుకున్న డ్రైవర్



**ఆదిలాబాద్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**
ఓ ఆటో డ్రైవర్ మానవత్వంతో ఉదారతను చాటుకున్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని మహాలక్ష్మి వాడకు చెందిన ఆటో డ్రైవర్ శివప్రసాద్ రాంపూర్ వద్ద మంగళవారం ఉదయం ఒక ప్రయాణికుడిని ఎక్కించుకొని పంజాబ్ చౌక్‌లో దింపేశారు. అయితే ఆటోలో ప్రయాణికుడు సలీమ్ తన ఫోన్ మర్చిపోయాడు. కాసేపటికి సలీమ్ ఫోన్ రింగ్ అవ్వగా డ్రైవర్ చూసి స్పందించి సలీమ్ తో మాట్లాడారు. అనంతరం డ్రైవర్ ను సలీమ్ కలువగా ఫోన్ తిరిగి ఇచ్చేశారు. దింతో సలీమ్ సంతోషించి డ్రైవర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**జన్నారం, జనవరి 7 (ప్రభాత సమాచారం)**
ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఇందన్పల్లి ఎఫ్ఆర్ఓ కారం శ్రీనివాస్ తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందన్ పెల్లి రేంజ్ పరిధిలోని మన మల్యాపూర్ నుంచి అక్రమంగా ఇసుక తీసుకొని వెళ్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని ఇందన్ పెల్లి రేంజ్ కార్యాలయానికి తరలించామన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



### నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో

# అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యం

## చెన్నూరు ఎమ్మెల్యే ఎమ్మెల్యే వివేక్



**చెన్నూర్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**
నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి తన విజయానికి కృషి చేసిన నియోజకవర్గ ప్రజలకు బహుమతిగా ఇస్తానని స్థానిక ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అన్నారు. మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణం లో రూ. 20 లక్షల నిధులతో నూతనంగా నిర్మించ తలపెట్టిన అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ తో పాటు 1.30 లక్షల నిధులతో మున్సిపాలిటీ పరిధిలో నిర్మించతలపెట్టిన ప్రైమరీ హెల్త్ సెంటర్ భవనాలకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో 100 కోట్ల నిధుల తో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అభివృద్ధి ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నని, అంబేద్కర్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయడం ఆనందంగా ఉందని ఆయన అన్నారు. పట్టణంలో నేతకాని, ముదిరాజ్ భవన నిర్మాణాలకు అతి తొందరలోనే నిధులు మంజూరు చేయించి భవన నిర్మాణ పనులు ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఇప్పటికే పట్టణంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు పూర్తి చేసుకున్నామని గత పది సంవత్సరాల నుండి పట్టణంలో అధ్వాన్నమైన రోడ్లతో ప్రజలు పడుతున్న ఇబ్బందులకు స్వస్తి పలుకుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కిష్టాపూర్ ప్రభుత్వ పాఠశాలకు ఉత్తమ అవార్డు




**జన్నారం, జనవరి 7 (ప్రభాత సమాచారం)**
జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల కిష్టాపూర్ నందు ప్రత్యేక బోధన అందించి జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించినందుకు గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము హెచ్‌వైబిఐజెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం మాదాపూర్ హైటెక్ సిటీ లోని నోవాటెల్ హోటల్ ఉత్తమ పాఠశాలగా అవార్డు తీసుకున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండ రాజన్న తెలిపారు. ఈ అవార్డును హైదరాబాద్ లోని నోవాటెల్ హోటల్ లో రాష్ట్ర విద్యా పరిశోధన సంస్థ డైరెక్టర్ రాధారెడ్డి, పాఠశాల విద్యాశాఖ అదనపు డైరెక్టర్ వెంకటనర్సమ్మ హైబిజ్. టీవీ డైరెక్టర్ రాజగోపాల్, మల్లారెడ్డి విద్యాసంస్థల డైరెక్టర్ ప్రీతి రెడ్డి, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ చేతుల మీదుగా ఎడ్యుకేషనల్ ఎక్సలెంట్ అవార్డు ను తీసుకోవడం జరిగిందన్నారు. ఈ అవార్డును తనతోపాటు ఉపాధ్యాయులు దామురాా కరుణాకర్ జాడి మురళి తీసుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత విద్యా సంవత్సరంలో ఎస్ ఎస్ సి ఫలితాలలో టెన్ బై టెన్ జిపిఏ సాధించినందుకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రతిభ పురస్కారాన్ని మా విద్యార్థి రాథోడ్ ఈశ్వర్ అందుకోవడం జరిగిందన్నారు. మంచిర్యాల జిల్లా విద్యాశాఖాధికారి .యాదయ్య, జిల్లా విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్లు చౌదరి సత్యనారాయణ మూర్తి, శ్రీనివాస్ రావు, రాజుకుమార్, యశోదర,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మంగ, ఉపాధ్యాయుల బృందాన్ని అభినందించారు.

### ప్రభుత్వ బాలికల గృహంలో

# బాలికకు ఆశ్రయం

### జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్



**మంచిర్యాల, జనవరి 7 (ప్రభాత సమాచారం)**
జిల్లా బాలల రక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది బృందం మంచిర్యాల రైల్వే స్టేషన్ సమీపంలో 8 సంవత్సరాల బాలికకు ప్రభుత్వ బాలికల గృహంలో ఆశ్రయం కల్పించడం జరిగిందని జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. గత సంవత్సరం జనవరి 15వ తేదీన మంచిర్యాల రైల్వేస్టేషన్ సమీపంలో 8 సంవత్సరాల బాలిక కాజల్ ను రెస్క్యూ చేయడం జరిగిందని, బాలల పరిరక్షణ సమితి ముందు బాలికను హాజరు పరిచి వారి ఆదేశాల ప్రకారం ప్రభుత్వ బాలికల గృహంలో ఆశ్రయం అందించి సంరక్షణ కల్పించడం జరుగుతుందని తెలిపారు. అప్పటినుండి ఈ బాలికకు సంబంధించి ఎవరు రాలేదని, ఈ బాలికకు సంబంధించి ఎవరైనా ఉన్నట్లయితే తగిన ఆధారాలతో జిల్లా కేంద్రంలోని బాలరక్ష భవన్ / నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని, వివరాలకు 8886592786, 9441506519, 9908541697 నంబర్లలో సంప్రదించవచ్చని ఆయన తెలిపారు.

## అక్రమ తరలిస్తున్న కలప పట్టివేత

**జన్నారం, జనవరి 7 (ప్రభాత సమాచారం)**
కవ్వాల్ టైగర్ జోన్‌లోని జన్నారం అటవీ డివిజన్ పరిధిలోని ఇంధన్ పల్లి రేంజ్ ఇస్లాంపుర గ్రామం వద్ద మంగళవారం తెల్లవారు జామున ద్విచక్ర వాహనంపై తరలిస్తున్న టేకు కలపను పట్టుకున్నట్లు ఇందన్పల్లి ఎఫ్ఆర్ఓ కారం శ్రీనివాస్ తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం రాత్రి నుంచి మంగళవారం తెల్లవారు జాము వరకు పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సందర్భంలో ఇస్లాంపుర గ్రామానికి చెందిన కొందరు ద్విచక్ర వాహనంపై విలువైన టేకు కర్ర తరలిస్తుండగా పట్టుకున్నామన్నారు. పట్టుకున్న ఆ టేకు కర్ర విలువ రూ.29134 రూపాయలు ఉంటుందన్నారు. ద్విచక్ర వాహనంతో పాటు టేకు కలపను ఇంధన్‌పెల్లి రేంజ్‌కు తరలించినట్లు వారు తెలిపారు. అటవీ అధికారులు పాల్గొన్నారు.



# కొత్త వైరస్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి





## ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లాను టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దడంతో జిల్లాలో 100 రోజుల కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, అదేవిధంగా చైనా నుంచి వస్తున్న మరో కొత్త వైరస్ పట్ల ప్రజలు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం కలెక్టరేట్‌లో ఉన్న ఆయా శాఖల ఉద్యోగులకు పరీక్షలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. టీబీతో పాటు కొత్తగా వచ్చే వైరస్ వ్యాప్తి నేపథ్యంలో వంద రోజుల క్యాంప్ ప్రోగ్రాంలో జిల్లా జైలు, డైట్ గ్రౌండ్‌లో చండీ హోమం వద్ద,పోలీస్ డిపార్ట్మెంట్‌లో ఉన్న సిబ్బందికి, పాఠశాలలు, కళాశాలలు వీటన్నిటిలో డ్రైమూడ్‌లో చేయడం జరుగుతుందన్నారు. మొబైల్ వ్యాన్ ద్వారా రక్త పరీక్షలు శాంపిల్స్ కలెక్ట్ చేయడానికి, వ్యాధి నిర్ధారణ తెలుసుకోవడానికి ఎక్స్ రే కూడా తీయడం జరుగుతుందని,వాటిలో ఏమైనా తెలిస్తే వెంటనే చికిత్స ఇవ్వడానికి అవకాశం ఉంటుందన్నారు.ముందుగా 200 మంది ఉద్యోగులకు రక్త పరీక్షలు, ఎక్స్ రే, టీబీతో పాటు ఇతర వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి నరేందర్ రాథోడ్ క్యాంపులు ఏర్పాటు చేసి, స్క్రీనింగ్ టెస్టులు చేయాలని వైద్య సిబ్బందిని కోరారు. ముఖ్యంగా చైనా నుంచి కొత్త వైరస్ బెంగళూరులో ఏర్పడిందని, ఆ వ్యాధి లక్షణాలు గుర్తించినందుకు హెల్త్ డిపార్ట్మెంట్ ఇదివరకే ప్రజలకు,అధికారులకు సూచనలు ఇవ్వడం జరిగిందని అన్నారు.కొత్తగా వచ్చే వైరస్ నుంచి మనకు మనం కాపాడుకోవాలంటే ఇంతకుముందు కరోనా పట్ల ఎలాంటి జాగ్రత్తలు తీసుకున్నామో,వాటిని పాటించడం అలవర్చుకుంటే ఈ వ్యాధి నుంచి కూడా మనం రక్షించుకో గలుగుతామన్నారు. మామూలు లక్షణాలు గల ఫ్లూలానే ఉండి దీనివల్ల దగ్గు, జలుబు వస్తుందనీ,ఇది ఇతరులకు కూడా వ్యాప్తి చెందే అవకాశం ఉందని,అందుకు అందరూ గుంపులు గా ఒకే చోట ఉండకుండా,ఇలాంటి వ్యాధి లక్షణాలు ఉన్న వ్యక్తులు బయటకు వెళ్లకుండా ఇంటిలోనే ఉండాలని,వ్యాధి ఉన్నవారు వైద్యులను సంప్రదించి సరియైన మందులు వాడి తగ్గించుకోవాలన్నారు. రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్,జిల్లా వైద్యాధికారి నరేందర్, రాథోడ్, టిబి అధికారి సుమ పాల్గొన్నారు.



## మద్యం సేవించి వాహనాలు నడపొద్దు

### జైనూర్ సీఐ రమేష్

**జైనూర్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**
మద్యం సేవించి వాహనాలు నడపకండి అని జైనూర్ సిఐ రమేష్, ఎస్సై సాగర్ అన్నారు. మంగళవారం జైనూర్ వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వద్ద జైనూర్ ఎస్సై తో కలిసి ఆటో చోదకులకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపకండి మద్యం మత్తులో ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగితే తమ కుటుంబసభ్యుల పరిస్థితి ఏమిటనే విషయాన్ని గుర్తు చేసుకోవాలని కోరారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడితే కోర్టులో హాజరు పరుస్తామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ, ఇన్సూరెన్స్, కలిగి ఉండలన్నారు. మైనర్లను వాహనాలు ఇవ్వరాదు మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే కేసులు నమోదు చేస్తామన్నారు, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలన్నారు. కారు నడిపేవారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వారితో పీసీ లు సిద్దార్థ్, గౌతమ్, వెంకటేష్ తదితరులున్నారు.

## వేట కోసం విద్యుత్ తీగలు అమర్చిన ముగ్గురి రిమాండ్



**బెజ్జూర్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**
బెజ్జూరు మండలంలోని ఏటిగూడా అటవీ ప్రాంతంలో జంతువుల వేట కోసం విద్యుతు తీగలు అమర్చిన మడే ప్రభాకర్, తుమ్మల మహేష్, జక్కం వినోద్ ముగ్గురిని అటవీశాఖ అధికారులు మంగళవారం పట్టుకున్నారు. వన్యప్రాణి సంరక్షణ చట్టం కింద వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎఫ్ఆర్ఓ ముసవీర్ తెలిపారు. అటవీ జంతువులను వేటాడితే చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ శ్రావణ్ కుమార్, ఎఫ్బిఓలు పాల్గొన్నారు.

## జిల్లా విద్యాశాఖ అధికారిణి ప్రణీతను పరామర్శించిన కలెక్టర్

**ఆదిలాబాద్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**
అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జిల్లా విద్యాశాఖ అధికారిణి ప్రణీతను మంగళవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ ఎలాంటి ఆందోళనకు గురి కాకూడదని, మెరుగైన చికిత్స అందించడం జరుగుతున్నదన్నారు. ప్రస్తుతం ఆరోగ్యం నిలకడగా ఉందని, ఆమె త్వరగా కోలుకుంటారని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. మెరుగైన వైద్యసేవలందించాలని జిల్లా వైద్యాధికారికి ఆయన సూచించారు.



# ఇండస్ట్రియల్ హబ్‌తో దశ మారనున్న వేంపల్లి



### మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

**మంచిర్యాల, జనవరి 7 (ప్రభాత సమాచారం)**
ఇండస్ట్రియల్ హబ్‌గా మారడంతో వేంపల్లి గ్రామం పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు. మంగళవారం పద్మనాయక ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన భూ దాతలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. భూములను ఇండస్ట్రియల్ హబ్ కోసం స్వచ్ఛందంగా ఇస్తున్నట్లు భూ యజమానులు తెలపడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా ప్రేమ్ సాగర్ రావు వారికి కృతజ్ఞతలు తెలిపారు. భూములను ఇచ్చిన వారికి పరిహారం నెలలోపు పంపిణీ జరిగేలా చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు. ఎకరానికి పదమూడున్నర లక్షలు పరిహారంగా చెల్లిస్తామని తెలిపారు. పరిహారంతో పాటు దసరా నాటికి అన్ని సౌకర్యాలతో ఇల్లు నిర్మించి అప్పగిస్తానని చెప్పారు. పరిశ్రమల ఏర్పాటు తర్వాత భూనిర్వాసితుల కుటుంబాలకు ఉద్యోగ అవకా శాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. మధ్య దళా రులను నమ్మి మోసపోవద్దని ఎల్లంపల్లి నిర్వా సితులకు ఇప్పటికి పరిహారం అందలేదని గుర్తు చేశారు. పారిశ్రామిక రంగం అభివృద్ధి విషయంలో ఎవరు అడ్డుపడిన సహించబోమ ని స్పష్టం చేశారు. విపక్షాలు అభివృద్ధిని అడ్డు కోవాలనే కుట్ర పన్నాయని ఆరోపించారు. బీజేపీ వ్యాపార పార్టీ ఓట్ల కోసం మతం, జపం చేస్తుందని బీఆర్ఎస్ దుకాణం మూతపడిందని అన్నారు. బీఆర్ఎస్ పదేళ్లు అధికారం లో ఉన్నా ప్రజలకు ఏమి చేయలేక పోయిందని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన అభివృద్ధి , సంక్షేమానికి కృషి చేస్తోందని అన్నారు. ప్రజలకు మాట ఇచ్చానంటే ఎట్టిపరిస్థితుల్లో మాట తప్పనని తప్పితే పదవికి రాజీనామా చేస్తానన్నారు. అనంతరం మంచిర్యాల పట్టణంలోని గోదావరి తీరాన మహాప్రస్థానం నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణ పనుల్లో అధికారులు జాప్యం చేయకుండా త్వరగా తిను పనులను పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ వైస్ చైర్మన్, నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపకార వేతనాల కోసం దరఖాస్తుల స్వీకరణ

### జిల్లా అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ లేబర్ ఎం.సురేందర్ కుమార్

**మంచిర్యాల, జనవరి 7 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ కార్మిక సంక్షేమ మండలి క్రింద అమలవుతున్న సంక్షేమ పథకాలలో భాగంగా దుకాణములు, వాణిజ్య సంస్థలు, కర్మాగారములు, మోటారు రవాణా సంస్థలు, సహకార సంస్థలు, ధార్మిక, ఇతర ట్రస్టులలో పని చేస్తున్న కార్మికుల పిల్లలు, కార్మికులకు 2023-24 విద్యా సంవత్సరంలో ఉత్తీర్ణులైన వారి నుండి ఉపకార వేతనాల కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ లేబర్ ఎం.సురేందర్కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి, ఐ.టి.ఐ. అభ్యర్థులకు 1000 రూపాయలు, పాలిటెక్నిక్ అభ్యర్థులకు 1 వేయి 500 రూపాయలు, ఇంజనీరింగ్, మెడిసిన్, లా, బి.ఎస్.సి. (అగ్రికల్చర్ / నర్సింగ్ / వెటర్నరీ / హార్టికల్చర్), బి.సి.ఎ., ఎం.సి.ఎ., బి. ఫార్మసీ, ఎం. ఫార్మసీ, బి.బి.ఎ., ఎం.బి.ఎ., డిప్లొమా ఇన్ మెడికల్ లేబొరేటరీ టెక్నీషియన్, పి.జి. డిప్లొమా ఇన్ మెడికల్ లేబొరేటరీ టెక్నీషియన్ అభ్యర్థులకు 2 వేల రూపాయలు ఉపకార వేతనం అందించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థుల మార్కుల శాతం ఆధారంగా ఎంపిక చేయడం జరుగుతుందని, ఎంపికైన లబ్ధిదారుల ఖాతాలలో మేడే నాటికి ఉపకార వేతనాలు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. అర్హత గల అభ్యర్థులు ఫిబ్రవరి 15వ తేదీ లోగా కార్మిక శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.




## మానసిక దివ్యాంగుల హక్కుల సంరక్షణకు కృషి చేయాలి

**ఆదిలాబాద్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**
మానసిక దివ్యాంగుల హక్కుల సంరక్షణకు పారా లీగల్ వాలంటీర్లు కృషి చేయాలని ఆదిలాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్ రావు సూచించారు. మంగళవారం ఆదిలాబాద్ కోర్టు ప్రాంగణంలోని న్యాయ సేవాసదన్ భవన్‌లో పారా లీగల్ వాలంటీర్లకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా మాజరై ప్రారంభించారు. శిక్షణను సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. న్యాయమూర్తులు శివరాం ప్రసాద్, హుస్సేన్, డిఎల్ఎస్ఏ కార్యదర్శి సౌజన్య, తదితరులున్నారు.

## వేంకటేశ్వర ఆలయంలో టీపీసీసీ అధ్యక్షుడి పూజలు

**ఆదిలాబాద్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్‌లోని మార్వాడి ధర్మశాలలోని వేంకటేశ్వర ఆలయాన్ని మంగళవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీ, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఏఐసిసి సెక్రటరీ విశ్వనాథన్ దర్శించుకున్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వారికి అర్చకులు ఆలయ విశిష్టతను వివరించారు. ఎమ్మెల్సీ విఠల్, జీసీసీ ఛైర్మన్ తిరుపతి, మాజీ ఎంపీ వేణుగోపాల చారి, మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## అటవీశాఖ ఆధ్వర్యంలో

# గిరిజనులకు దుప్పట్ల పంపిణీ

**సిర్పూర్ (టి), జనవరి 7 (ప్రభాత సమాచారం)**

చలి నుంచి రక్షణ కోసం పేద గిరిజన వృద్ధులు, వితంతువులు, మహిళలకు అటవీశాఖ డివిజనల్ ఆఫీసర్ సుశాంత్ సుకుదేవ్ ఆధ్వర్యంలో సిర్పూర్ (టీ) రేంజ్ పరిధిలోని పూసుగూడ, రావన్నపల్లి, మేడిపల్లి గ్రామాల్లో దుప్పట్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాగజ్నగర్ ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ సుశాంత్ సుఖ్ దేవ్ మాట్లాడుతూ అడవులతోనే మానవుల మనుగడ ముడిపడి ఉందని, అడవులకు నిప్పు పెట్టవద్దని, వన్యప్రాణులకు ఎలాంటి హాని తలపెట్టవద్దని, వన్యప్రాణులతో కూడిన అడవులను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని గుర్తు చేశారు. కార్యక్రమంలో రేంజ్ ఆఫీసర్ ఇక్బాల్ హుస్సేన్, సెక్షన్ ఆఫీసర్లు వందన, తిరుపతి, మోహన్ రావు, మోతిలాల్, సుబాన్ గౌరి, బీట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# చిన్ననాటి స్నేహితుల ఔదార్యం



**ఆసిఫాబాద్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**

నిరుపేద కుటుంబానికి చెందిన ఒక స్నేహితుడు మృతి చెందితే అతని కుటుంబ సభ్యులను ఆదుకోవడానికి కొందరు స్నేహితులు కలిసి ఆర్థిక సహాయం అందజేశారు. పట్టణంలోని తారక రామనగర్‌లో నివసిస్తున్న మల్లేష్(48) అనారోగ్యంతో గతేడాది నవంబర్‌లో మృతి చెందాడు. అతనికి తల్లి, భార్య, కుమార్తె ఉన్నారు. అతడు పట్టణంలో ఒక వ్యాపారి వద్ద పనులు నిర్వర్తించేవాడు. డొక్కడితే గాని రోక్కాడని పరిస్థితుల్లో మల్లేష్ మృతి చెందడంతో అతని కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈ విషయం తెలుసుకున్న అతని చిన్ననాటి స్నేహితులు వారి కుటుంబ సభ్యులను ఆర్థికంగా ఆదుకునేందుకు అందరూ కలిసి జమ చేసిన రూ.15 వేలతో పాటు నెలకు సరిపడా కిరాణా సామాన్లు అందజేశారు. అదేవిధంగా అతని కుమార్తె చదువుల కోసం రూ. 44 వేల విలువగల బాండ్‌ను తీశామని, త్వరలో అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రదీప్, రవీందర్, శ్రీధర్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## కెరమెరి పోలీసుల ఆధ్వర్యంలో

# ఆదివాసీలకు దుప్పట్లు పంపిణీ

**కెరమెరి, జనవరి 7 (ప్రభాత సమాచారం)**

కెరమెరి పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని ఝూర్రీ కొలంగూడ, గ్రామానికి చెందిన కొలాం ఆదివాసీ వృద్ధులకు ఎస్సై గుంపుల విజయ్ కుమార్ దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్న నేపథ్యంలో చలి తీవ్రత పెరిగిందన్నారు. వృద్ధులు ఇబ్బందులు పడకుండా తమ వంతు బాధ్యతగా దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందని అయన అన్నారు.



# మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దు



**కాగజ్‌నగర్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**

కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ రావు పర్యవేక్షణలో ప్రత్యేక షెడ్యూల్‌లో భాగంగా మంగళవారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతీ ఒక్కరు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు. దేశ భవిష్యత్ యువత చేతిలో ఉందని, తొందరపాటుతనంతో నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దన్నారు. తమ తల్లిదండ్రులు వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ రోడ్ సేఫ్టీ పాటించేలా చూడాల్సిన బాధ్యత ఉందని, అతి వేగంతో, అజాగ్రత్తగా వాహనాలు నడపడంతో

## ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

నడిపే వారితోపాటు ఎదుటి వారు కూడా ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంటుందని తల్లితండ్రులకు తెలపాలని సిఐ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థి దశ నుండే ట్రాఫిక్ రూల్స్‌పై, రోడ్ సేఫ్టీలపై అవగాహనా ఉండాలని, తల్లితండ్రులకు హెల్మెట్ తప్పనిసరిగా ఉపయోగించాలని, రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, వాహనాలకు సంబంధిత పత్రాలన్ని ఉంచుకోవాలని సూచించాలని తెలిపారు.



## శాంతియూతంగా..

# సంక్రాంతిని జరుపుకోవాలి

**కుభీర్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**



సంక్రాంతి పండగను శాంతి యుతంగా జరుపుకోవాలని కుభీర్ ఎస్సై రవీందర్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రమైన కుభీర్ పోలీస్ స్టేషన్‌లో విలేకరల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. సంక్రాంతి పండగ సందర్భంగా ఆయా గ్రామంలో యువకులు, విద్యార్థులు గాలిపటలు ఎగురావేయడానికి నిషేధిత చైనా మంజా ధరని ఉపయోగించారాదాని. దింతో చైనా మంజా ఏంతో హానికరంగా ఉంటుందని అన్నారు. దింతో గ్రామంలో ఉన్న కిరాణా షాపుల యజమానులు చైనా మంజాన అమ్మినట్టిలతే వారిపైన చర్యలు తీసుకొంటామని అన్నారు. అదే విదంగా గ్రామమలో ఉన్న యువకులు, చిన్న పిల్లలు మిద్యపై జాగ్రత్తగా గాలిపటాలు ఎగురవేయాలని, తల్లిదండ్రులు గమనించాలని ఆయన సూచించారు.

# దౌర్జన్యంగా భూములను తీసుకుంటున్నారు..!



**మంచిర్యాల, జనవరి 7 (ప్రభాత సమాచారం)**

మండలంలోని వేంపల్లి, ముల్కల్ల, పోచంపహాడ్ శివారులో ఇండస్ట్రియల్ హబ్ కోసం పేద రైతుల భూములను ప్రభుత్వం దౌర్జన్యంగా గుంజుకుంటుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. మంగళవారం ముల్కల్లలోని దళిత రైతులను కలిశారు. ఆయన మాట్లాడుతూ ముల్కల్ల, వేంపల్లి, పోచంపహాడ్‌లో ఇండస్ట్రియల్ పార్కు కోసం సుమారు 295 ఎకరాల భూమి సేకరణకు ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు అనుచరులు గ్రామాల్లోని దళిత రైతులను బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి నోటీసులు, జీవోలు ఇవ్వకుండా ఎస్సీ, బీసీ సామాజిక వర్గాల ప్రజలు సాగు చేసుకుంటున్న భూములను గుంజుకుంటే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రియల్ ఎస్టేట్ కంపెనీగా మారిందని, అప్పటి ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన భూములను ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం లాక్కుంటోందన్నారు. రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి దౌర్జన్యం ఎంత ఉందో, అంతకంటే పదిరెట్లు మంచిర్యాలలో ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు దౌర్జన్యం ఉందన్నారు. రాష్ట్రంలో ప్రతి ఇంట్లో కాంగ్రెస్‌ను ఎందుకు గెలిపించారని ప్రజలు బాధపడుతున్నారన్నారు. ఇండస్ట్రియల్ హబ్ కోసం కోసం ఇచ్చే భూముల్లో మార్కెట్ ధర సుమారు రూ.50 లక్షలు ఉంటుందని, ఎమ్మెల్యే సమావేశం పెట్టి భూముల ధరలను రూ.13 లక్షలుగా నిర్ణయించారని, ఏ ప్రాతిపదికన ఎకరానికి రూ.13 లక్షలు నిర్ణయించారో చెప్పాలన్నారు. రైతుల నుంచి భూములు తీసుకోవాలంటే వారికి మార్కెట్ ధర ప్రకారం చెల్లించాలన్నారు. ముల్కల్ల, వేంపల్లిలోని కాంగ్రెస్ నాయకులు సతీష్‌గౌడ్, సంజయ్‌రావులు ఈ భూములను లాక్కునేందుకు ముఖ్య పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు మాట్లాడుతూ తన హయాంలో వేంపల్లి, ముల్కల్ల గ్రామాల్లోని రైతులకు ఒక్కో కుటుంబానికి 20 గుంటల చొప్పున 45 మందికి ఇప్పించానన్నారు. వీరు ఏండ్లుగా సాగు చేసుకుంటున్నారని, ప్రభుత్వం తక్కువ ధరకు భూమిని తీసుకుంటే ఆ కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. రైతులు, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం బీఆర్ఎస్ పోరాటాలు చేస్తుందన్నారు. బీఆర్ఎస్ నాయకులు విజిత్‌రావు, సందెల వెంకటేష్, రవీందర్‌రెడ్డి, అంకం నరేష్, వెంకటేశ్వర్‌రావు, మంచాల శ్రీనివాస్, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

# భర్త ఆత్మహత్య.. భార్యపై కేసు నమోదు



**బెజ్జూర్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**

పురుగుల మందు సేవించి వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని గబ్బాయి గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. అందుగులగుడ గ్రామానికి చెందిన కోరేత ప్రకాష్ (32) అనే వ్యక్తి, గబ్బాయి గ్రామానికి చెందిన లలితను 13 సంవత్సరాల క్రితం వివాహం చేసుకున్నారు. వీరికి 9 సంవత్సరాల కూతురు కలదు. భార్య ప్రవర్తన బాగు లేకపోవడంతో మూడు సంవత్సరాల నుండి తన ప్రవర్తన మార్చుకోవాల్సిందిగా పలుమార్లు భార్యకు చెప్పినా పట్టించుకోలేదని తెలిపారు. ఎంత చెప్పినా భార్య వినకపోవడంతో సోమవారం సాయంత్రం గబ్బయ్ గ్రామంలోని తమ ఇంటి పెరటిలో పురుగుల మందు సేవించి అపస్మారక స్థితిలో ఉన్నట్లుగా మదే విలకర్ తెలపడంతో 108 అంబులెన్స్‌లో బెజ్జూర్ సామాజిక ఆసుపత్రికి తరలించినారు. మెరుగైన వైద్య చికిత్సల నిమిత్తం కాగజ్‌నగర్ ఆస్పత్రికి తరలించాల్సిందిగా తెలపడంతో బెజ్జూర్ నుంచి కాగజ్‌నగర్ ఆస్పత్రికి తరలించే క్రమంలో మృతి చెందినట్లు తెలిపారు. సోదరుడి చావుకు కారణమైన సోదరుని భార్య లలితపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రవీణ్ తెలిపారు.

# సికిల్ సెల్ పరీక్షలు నిర్వహించాలి



**చింతలమానేపల్లి, జనవరి 7 (ప్రభాత సమాచారం)**

మండలంలోని రవీంద్రనగర్‌లోని బాబాపూర్, గంగాపూర్ పీహెచ్సీని మంగళవారం డీఎంహెచ్ఓ సీతారాం సందర్శించారు. ఆయన మాట్లాడుతూ మహిళలు, పిల్లలకు సైకిల్ సెల్ అనిమియా స్కీనింగ్ నిర్వహించలన్నారు. గుర్తించిన వారిలో రక్తం తక్కువగా ఉన్నవారికి మందులను అందించాలని సూచించారు. మండలంలోని సుమారు 5వేల మంది రక్త నమూనాలు సేకరించాలని అన్నారు. సికిల్ సెల్ అనీమియా యొక్క లక్షణాలు సాధారణంగా 6 నెలల వయస్సులో ప్రారంభమవుతాయి. అవి ఒక వ్యక్తి నుండి. మరొక వ్యక్తికి భిన్నంగా ఉంటాయి అవి కాలక్రమేణా మారవచ్చు అన్నారు. రక్త హీనత. విపరీతమైన నొప్పి, చేతులు, కాళ్ళు వాపు. ఇన్ఫెక్షన్లు నొప్పి. సికిల్సెల్ అనీమియా యొక్క సాధా రణ లక్షణాలు. మండలంలో వెయ్యి మంది రక్త నమూనాలు సేకరించినట్లు డా. రాజ్‌కుమార్ అధికారులకు తెలిపారు. ఆయన వెంట ప్రోగ్రాం అధికారి డాక్టర్ అజీముద్దీన్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజ్ కుమార్ ఉన్నారు.




■ ఉమ్మడి జిల్లాలో మొత్తం ఓటర్ల సంఖ్య 23,25,517 మంది ■ పురుషులతో పోల్చితే మహిళలే అధికం
■ నియోజకవర్గాల వారీగా టాప్‌లో మంచిర్యాల.. చివరన బెల్లంపల్లి ■ తుది జాబితా ప్రకటించిన అధికారులు
■ నాలుగు జిల్లాల్లోనూ మహిళలే ఆధిక్యం ■ సంక్రాంతి పండగా తర్వాతా నోటిఫికేషన్‌కు అవకాశం

(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)
ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఓటర్ల లెక్క తేలింది. ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం - 2025లో భాగంగా ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాల్లోని ఓటర్ల తుది జాబితాను ఆయా జిల్లాల ఎన్నికల అధికారులు(కలెక్టర్లు) ప్రకటించారు. ఈ ప్రకారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా 23,25, 517 మంది ఓటర్లున్నారు. ఇందులో పురుషులు 11,37, 514 మంది, మహిళలు 11,87,865 మంది, ఇతరులు 138 మంది ఉన్నారు. పురుష ఓటర్లతో పోల్చితే మహిళా ఓటర్ల సంఖ్యనే ఉమ్మడి జిల్లాలో ఎక్కువగా ఉంది. 50,351 మంది మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు. నియోజకవర్గాల వారీగా పరిశీలిస్తే మంచిర్యాల నియోజకవర్గంలో అత్యధిక ఓటర్లుండగా బెల్లంపల్లిలో అత్యల్ప ఓటర్లు ఉన్నారు.

**నిర్మల్ నియోజకవర్గంలో అతివలే అధికం..**

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా పురుష ఓటర్లతో పోల్చితే మహిళా ఓటర్ల సంఖ్యనే అధికంగా ఉంది. ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థుల భవితవ్యాన్ని అతివలే నిర్ణయించనున్నారు. మహిళా ఓటర్లు నిర్మల్ నియోజకవర్గంలో అత్యధికంగా 14, 642 మంది ఉండగా అత్యల్పంగా సిర్పూర్‌లో 488 మంది ఉన్నారు. ఇక నియోజకవర్గాల వారీగా పరిశీలిస్తే.. ముథోల్లో 7,850, చెన్నూర్లో 2,085, బెల్లంపల్లిలో 2,127, మంచిర్యాలలో 3,115, ఆసిఫాబాద్లో 1,998, ఖానాపూర్‌లో 5,392, ఆదిలాబాద్‌లో 5,755 మంది ఉండగా బోథ్ 6, 899 మంది మహిళా ఓటర్లు అధికంగా ఉన్నట్లుగా ఎన్నికల అధికారులు ప్రకటించిన జాబితా స్పష్టం చేస్తోంది.

**అన్ని రెవెన్యూ కార్యాలయాల్లో...**

అధికారులు ప్రకటించిన ఓటర్ల తుది జాబితాను నాలుగు జిల్లాల కలెక్టరేట్లు, ఉట్నూర్, ఆసిఫాబాద్ సబ్ కలెక్టర్ కార్యాలయాలతో పాటు ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాల్లోని నోటీసు బోర్డులపై ప్రదర్శించారు. అలాగే ఉమ్మడి జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలతో పాటు బీఎ ల్వోల వద్ద కూడా అందుబాటులో ఉంచనున్నారు.

**కొత్తగా 21వేల ఓటర్లు నమోదు..**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కొత్తగా 21,902 మంది ఓటర్లు పెరిగారు. గతేడాది అక్టోబర్ 29న ప్రకటించిన ముసాయిదా జాబితా నుంచి సోమవారం ప్రకటించిన తుది జాబితా వరకు ఈ సంఖ్య నమోదైంది. అలాగే నాలుగు జిల్లాల పరిధిలో మరణించిన, శాశ్వతంగా వలస వెళ్లిన 6,5 75 మంది ఓటర్లను జాబితా నుంచి తొలగించారు. కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో 1475 మంది ఓటర్లను తొలగించగా, కొత్తగా 4,984 మంది కొత్తగా ఓటు హక్కు పొందారు. మంచిర్యాలలో 2,282 మంది ఓటర్లను తొలగించగా, 5,216 మందిని ఓటర్లుగా కొత్తగా చేర్చారు. ఆదిలాబాద్ జిల్లాలో 1898 మంది ఓటర్లను జాబితా నుంచి తొలగించగా, 5,430 మందిని కొత్తగా చేర్చారు. నిర్మల్ జిల్లాలో 920 మందిని ఓటర్ల జాబితా నుంచి తొలగించగా, కొత్తగా 6,272 మంది ఓటు హక్కు పొందారు. ఇదిలా ఉండగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలే కీలకం కానున్నారు. పల్లె పోరులో అభ్యర్థుల గెలుపోటములను నిర్ణయించడంలో మహిళా ఓటర్లే నిర్ణయాత్మకమైన పాత్ర పోషించనున్నారు. సంక్రాంతి తర్వాత ఏ క్షణంలోనైనా స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకావకం ఉన్నట్లు తెలుస్తోంది.

## రోడ్డు ప్రమాదంలో
# యువకుడు మృతి

ఆదిలాబాద్, జనవరి 7 (ప్రభాత సమాచారం)
మండలంలోని రాంపూర్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో శ్రావణే రవి (37) మృతి చెందినట్లు ఎస్సై ముజాహిద్ తెలిపారు. ఆదిలాబాద్ పట్టణంలోని దస్నాపూర్ కాలనీకి చెందిన రవి పని నిమిత్తం మంగళవారం ద్విచక్ర వాహనంపై కోడద్ గ్రామానికి వెళ్లి తిరిగివస్తుండగా మార్గమధ్యలో రాంపూర్ సమీపంలో ఎదురుగా వచ్చిన బొలెరో వాహనం ఢీ కొట్టింది. తీవ్రగాయాలు కావడంతో గమనించిన స్థానికులు 108లో రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుని భార్య వాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## బైక్ అదుపుతప్పి ఒకరి మృతి

సోన్, జనవరి 7 (ప్రభాత సమాచారం)
రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై కె.గోపి తెలిపిన వివరాల ప్రకారం గాంధీనగర్‌కు చెందిన మోరె తిరుపతి (49) సోమవారం మాదాపూర్ గ్రామ సమీపంలోని గోదావరినదిలో చేపలు పట్టేందుకు వెళ్లాడు. రాత్రి ఇంటికి తిరిగివస్తుండగా సబ్ స్టేషన్ వద్ద బైక్ అదుపుతప్పి కిందపడడంతో తీవ్రగాయాలయ్యాయి. గమనించిన స్థానికులు నిర్మల్ ఆస్పత్రికి తరలించారు. తలకు తీవ్రగాయాలు కావడంతో పాటు రక్తస్రావం జరగడంతో ఆస్పత్రిలో పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధా రించారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# విధుల్లో చేరిన 'సమగ్ర' ఉద్యోగులు



ఆసిఫాబాద్, జనవరి 7 (ప్రభాత సమాచారం)
సమస్యల పరిష్కారం కోసం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో జరిగిన చర్చలు సఫలం కావడంతో విధుల్లోకి చేరుతున్నట్లు సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షురాలు శృతిక తెలిపారు. విధుల్లో చేరుతున్నట్లు మంగళవారం జిల్లా కేంద్రంలో విద్యాశాఖ ఏడీ గామినియల్కు లేఖ అందించారు. ఆమె మాట్లాడుతూ ప్లేస్కేల్ అమలు కోసం కేబినెట్ సబ్ కమిటీ త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని, మిగిలిన అంశాలను విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీకి పంపించి ఆమోదం తెలుపుతున్నామని డిప్యూటీ సీఎం హామీ ఇచ్చారని పేర్కొన్నారు. జిల్లాలో పనిచేస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులందరు విధుల్లో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉద్యోగులు తుకారం, మోహన్, నగేష్, సంతోష్, నలంద, కవిత తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన ధాన్యానికి మద్దతు ధర

దహెగాం, జనవరి 7 (ప్రభాత సమాచారం)
నాణ్యమైన వరి ధాన్యానికి ప్రభుత్వ మద్దతు ధర లభిస్తుందని అదనపు కలెక్టర్ డేవిడ్ అన్నారు. మండల కేంద్రంతోపాటు ఐనం, లగ్గాం గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను మంగళవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లు సంక్రాంతి పండుగ లోగా పూర్తి చేయాలన్నారు. కొనుగోలు చేసిన ధా న్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలన్నారు. ఆయన వెంట డీసీవో బిక్కునాయక్, డీటీ శ్రీనివాస్, ఏఈవో వంశీ, సీఈవో నారాయణ, సిబ్బంది జీవన్, నరసింహ తదితరులు పాల్గొన్నారు. మండలంలో వరిధాన్యం కొనుగోళ్లు రెండు రోజుల్లో పూర్తిచేయాలని అదనపు కలెక్టర్ డేవిడ్ అన్నారు. మండలంలోని దుబ్బగూడ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం పరిశీలించారు. వివరాలను అడిగి తెలుసుకున్నారు. కొనుగోళ్లలో జాప్యం చేయొద్దన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రాజ్కుమార్, ఏపీఎంలు దుర్గయ్య, శ్రీనివాస్, సీసీలు రాజేష్, సిబ్బంది పాల్గొన్నారు.






## అంగన్వాడీల ఆందోళన

ఆదిలాబాద్, జనవరి 7 (ప్రభాత సమాచారం)
తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడీలు మంగళవారం ఆందోళన చేపట్టారు. ఏఐటీయూసీ అనుబంధ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. యూని యన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ మాట్లాడుతూ.. అంగన్వాడీల సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చంద్రకళ, చాయ, సంగీత, సుశీల, రుక్మిణి, జంగుబాయి తదితరులు పాల్గొన్నారు.

## వందశాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలి

ఉట్నూర్, జనవరి 7 (ప్రభాత సమాచారం)
రాబోయే ఇంటర్ మీడియట్ పరీక్షలలో వంద శాతం ఫలితాలు వచ్చేలా లెక్చరర్లు సిద్ధం చేయాలని డీఐఈఓ రవీందర్ సూచించారు. మంగళ వారం ఆయన ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆక స్మికంగా తనిఖీ చేశారు. కాలేజ్‌లో స్టూడెంట్స్ తో మాట్లాడారు. సిలబస్ కంప్లీట్ చేశారా, బోధన ఎలా ఉంది, మీకు అర్థం అవుతుందా అని అడిగి తెలుసు కున్నారు. ఆయన వెంట కాలేజ్ ప్రిన్సిపాల్ ధన్ రాజ్, కాలేజ్ లెక్చరర్లు శ్రీనివాస్, సువర్ణ, శ్రీలత, గణేష్, వినోద్, లక్ష్మణ్, సుజాత, తిరుపతి, సవిన్, దశరథ్, కిషోర్ ఉన్నారు.

## బీడీ కార్మికుల ఆందోళన

బోథ్, జనవరి 7 (ప్రభాత సమాచారం)
మండలంలోని వివిధ గ్రామాల నుంచి 500 మంది కార్మికులు స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకుని అర్హులైన వారందరికీ పెన్షన్లు ఇవ్వాలని నినాదాలు చేస్తూ ఆందోళనకు దిగారు. కార్మి కులు మాట్లాడుతూ మాకు పెన్షన్లు మంజూరు చేయా లని, మేము బీడీలు చుట్టి మా కుటుంబాలని పోషించు కుంటున్నాం... ఇదే మా జీవనాధారం అని అన్నారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ సుభాష్ చంద్ర కార్మికులతో మాట్లాడారు. కార్మికులు ఆందోళన చేస్తున్నారన్న విషయం తెలుసుకున్న పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు.

# సమ్మె నోటీసు అందజేసిన మున్సిపల్ కార్మికులు

ఆసిఫాబాద్, జనవరి 7 (ప్రభాత సమాచారం)
జీవో నంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని, ఇతర డిమాండ్లు పరిష్కరించాలని ఆసిఫాబాద్ మున్సిపల్ కార్మి కులు కోరారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలో మంగళవారం మున్సిపల్ కమిషనర్ భుజంగ్గారావుకు సీఐటీయూ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజేందర్, మున్సిపల్ కార్మికుల యూనియ న్ అధ్య క్షుడు మాల్ల రాజు మాట్లాడుతూ ఆసిఫాబాద్ పంచాయతీ మున్సిపాలిటీగా మారి 11 నెలలవుతున్నా కార్మికులకు జీవో 60 ప్రకారం వేతనాలు ఇవ్వడం లేదన్నారు. ఇతర బల్దియాల్లో మాదిరిగా ఆసిఫాబాద్‌లో నూ సౌకర్యాలు వర్తింపజేయాలన్నారు. వేతనాలు పెంచని పక్షంలో 15 రోజుల తర్వాత ఎప్పుడైనా సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్, దుర్గప్రసాద్, ప్రభాకర్, లక్ష్మి, సంధ్య, పద్మ, బాలేష్, జగదీష్, నరేష్, దుర్గయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.





## వందే భారత్ రైలును నిలపాలి

**మంచిర్యాల, జనవరి 7 (ప్రభాత సమాచారం)**
నాగపూర్ సికింద్రాబాద్ వందే భారత్ రైలు మంచిర్యాలలో నిరవాలని కోరుతూ రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్నకు జిల్లా బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఆదయపరంగా మంచిర్యాల రైల్వే స్టేషన్ మెరుగైన స్థానంలో ఉందని, ఈ రైలు నిలుపుదలతో మరింత పెరుగుతుందని వారు మంగళవారం తెలిపారు. ఇక్కడ ప్రజలకు లబ్ధిచేకూరుతుందని రాతపూర్వకంగా అవసరాన్ని వివరించినట్లు పేర్కొన్నారు.

## సీసీ రోడ్డు పనులకు భూమి పూజ



**బెల్లంపల్లి, జనవరి 7 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి మండలంలోని లింగాపూర్ గ్రామంలో పలు అభివృద్ధి పనులకు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూర్ రామచందర్ ప్రారంభించారు. గ్రామంలో తలపెట్టిన సీసీ రోడ్డు పనులకు మంగళవారం ఆయన కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దర్ని సత్యనారాయణ జాడీ మహేష్, మహేశ్వర్ రెడ్డి, దేవ రమేష్, వంశీ భీమరాజ్ పాల్గొన్నారు.

## సీఐ అరెస్టుతో బెల్లంపల్లిలో కలకలం

**బెల్లంపల్లి, జనవరి 7 (ప్రభాత సమాచారం)**



మహబూబాబాద్ జిల్లా తొర్రూరు సీఐ జగదీష్ నుఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకోవడం బెల్లంపల్లిలో మంగళవారం చర్చనీ యాంశమైంది. 2021లో బెల్లంపల్లి రూరల్ సీఐగా వచ్చిన జగదీష్ 2022 మార్చిలో తాండూర్ సీఐగా బదిలీపై వెళ్లారు. అక్కడ 2024 ఏప్రిల్ వరకు బాధ్యతలు నిర్వహించారు. బెల్లంపల్లి సబ్ డివిజన్ పరిధిలో దాదాపు రెండున్నర ఏళ్ల పాటు జగదీష్ విధులు నిర్వహించారు. పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా కేసులో ఏసీబీకి పట్టుబట్టాడు.

## బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయాలి

**లోకేశ్వరం, జనవరి 7 (ప్రభాత సమాచారం)**
శాసనసభ ఎన్నికల సమయంలో కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయాలని బీజేపీ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం లోకేశ్వరం మండల తహశీల్దార్ మోతీరాంనకు వినతిపత్రం అందజేశారు. 28 శాతం ఉన్న బీసీల రిజర్వేషన్ను 42 శాతం చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని పేర్కొన్నారు. వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు బాజీరావు, సుమన్ తదితరులు ఉన్నారు.



# జిన్నింగ్ మిల్లులో ప్రమాదం

**పత్తి బేళ్లు మీద పడి.. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి**
**పోలీసులకు ఫిర్యాదు.. కేసు నమోదు చేసిన పోలీసులు**
**బోథ్ స్వప్న జిన్నింగ్ ఫ్యాక్టరీలో ప్రమాదం**

**బోథ్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలోని స్వప్న జిన్నింగ్ ఫ్యాక్టరీలో ఓ కూలీ పని చేస్తుండగా ప్రమాదవశాత్తు ఆయనపై పత్తి బేళ్లు పడి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. ఆదిలాబాద్ పట్టణంలోని కుర్షిద్ నగర్ కాలనీకి చెందిన గాయక్వాడ్ శాంతరామ్ (54) అనే వ్యక్తి గత రెండు నెలలుగా స్థానిక స్వప్న జిన్నింగ్ లో కూలిగా పనిచేస్తున్నాడు. మంగళవారం జిన్నింగ్ ఫ్యాక్టరీ ఆవరణలో దీపక్ అనే మరో కూలితో కలిసి పత్తి గటాన్ లు ఒక క్రమంలో పెడుతుం డగా ప్రమాదవశాత్తు 1.7 క్వింటాళ్ల బరువున్న గటాన్ శాంతరామ్ పై పడింది. దీంతో ఆయనకు తీవ్ర రక్తస్రావం అయి స్పృహ కోల్పోయి పడిపోయాడు. వెంట నే అతన్ని స్థానిక ప్రభుత్వ సివిల్ ఆసుపత్రికి తరలించి చికిత్సలు చేయించారు. చికిత్స పొందుతూ ఆయన మృతి చెందాడు. మృతుడి భార్య గాయక్ వాడ్ నీలాబాయ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు.



## అభివృద్ధి పనులపై సమీక్ష



**ఆదిలాబాద్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**
జిల్లా కలెక్టర్ రాజర్షి షా మంగళవారం నుండి ప్రిన్సిపల్ సెక్రటరీ గవర్నర్ దానకిషోర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ దత్తత తీసుకున్న అదిలాబాద్‌లోని మాంగ్లి, బుర్కి హాబిటేషన్‌లో చేపడుతున్న అభివృద్ధి పనులపై సమీక్షించారు. బుర్కి అంగన్వాడి భవనం, కమ్యూనిటీ హాల్ పూర్తిచేయడం జరిగిందనీ, రోడ్డు నిర్మించేందుకు మంజూరు కాగా మధ్య మధ్యలో వాగులు ఉండడంతో రోడ్డు నిర్మాణానికి అంతరాయం కలుగుతున్న సందర్భంగా కల్వర్టు నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపాలని శివకుమార్‌ను ఆదేశించారు.

## ఆదిలాబాద్‌లో ప్రమాదవశాత్తు ఇస్త్రీ షాపు దగ్ధం



**ఆదిలాబాద్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని దస్నాపూర్‌లోని ఇస్త్రీ షాపు ప్రమాదవశత్తు కాలిపోయింది. ఈ విషయం తెలుసుకున్న రజక సంఘం నాయకులు అక్కడికి చేరుకొని బాధితుడు కదదారపు సంటెన్నకు ధైర్యం చెప్పారు. సోమవారం రాత్రి 7.30 గంటలకు ఇస్త్రీ పనులు ముగించుకుని 8.30 గంటల వరకు షాపులో ఉండి ఇంటికి వెళ్లిపోయానని బాధితుడు సంటెన్న తెలిపారు. రాత్రి 10.30 గంటల సమయంలో షాపుల్లో మంటలు చెలరేగుతున్నాయని చెప్పడంతో అక్కడి చేరుకున్నట్టు పేర్కొన్నారు. అప్పటికే అగ్నిమాపక అధికారులు మంటలను అదుపు చేశారన్నారు. షాపులో ఉన్న మూడు ఇస్త్రిలతో పాటు ఫ్యాన్, టెబుళ్లు, కూర్చీలు బట్టలు దగ్ధమయ్యాయని తెలిపారు. దాదాపు రూ.లక్ష వరకు నష్టం వాటిల్లిందని బాధితుడు చెప్పాడు. అదే విధంగాఈ విషయం తెలుసుకున్న సామాజికవేత్త ముడుపు మౌనిష్ రెడ్డి బాధితుడిని పరామర్శించి రు5.ఐదు వేల ఆర్థిక సాయం అందించారు.

## ఆటో బోల్తా పడి ఒకరు మృతి

**బజార్‌హత్నూర్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**
మండలంలోని దేగామ గ్రామ సమీపంలోని సబ్ స్టేషన్ దగ్గర మూల మలుపు వద్ద ఆటో బోల్తా పడి ఒకరు మృతి చెందగా ముగ్గురికి తీవ్ర గాయాల పాలైన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై అప్పారావు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గిర్నూర్ గ్రామానికి చెందిన పల్లెపు రాకేష్ ఆటో నంబర్ టిఎస్ 01యూఏ 6533 అనే ఆటోలో పోచమ్మ దగ్గర విందుకు వచ్చి తిరుగు ప్రయాణంలో సబ్ స్టేషన్ దగ్గరలో ఉన్న మూలమలుపు వద్ద ఆటో బోల్తా పడడంతో గిర్నూర్ గ్రామానికి చెందిన లింగంపల్లి ఆదేళ్ల అక్కడికక్కడే మృతి చెందగా మరో ముగ్గురికి తీవ్ర గాయాలు అవ్వడంతో అంబులెన్స్‌లో రిమ్స్‌కు తరలించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ఆలయంలో చోరీకి యత్నం

**ఆసిఫాబాద్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**
ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణవాడ బాలేశ్వర ఆలయంలో మంగళవారం చోరీకి పాల్పడిన ఓ బాలుడిని స్థానికులు పట్టుకున్నారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆసిఫాబాద్ మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలుడు ఆలయం గేట్ కింది భాగం నుంచి లోపలికి చొరబడి చోరీకి పాల్పడుతుండగా స్థానికులు గమనించి ఆలయంలో లోపల బంధించి బాలుడు చేతులు కట్టేసి స్థానిక పోలీసులకు అప్పగించారు. కాపల కోసం ఆలయం బయట ఉన్న మరో బాలుడు స్థానికులను చూసి సైకిల్ ఎక్కి పారిపోయినట్లు చెబుతున్నారు. కాగా పట్టుకున్న బాలుడిని పోలీస్ స్టేషన్ తీసుకెళ్లి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించారు.

## ఆదిలాబాద్ మున్సిపాలిటీలో వేగంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే

**ఆదిలాబాద్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**
ఇందిరమ్మ ఇళ్ల కోసం జిల్లా వ్యాప్తంగా ఇళ్ల సర్వే చేస్తున్న సిబ్బంది మహిళల నుంచి స్వీకరించిన దరఖాస్తుల ఆధారంగా గ్రామాల్లో కార్యదర్శులు, మున్సిపాలిటీల్లో వార్డు అధికారులు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వివరాలు సేకరిస్తున్నారు. మంగళవారం మున్సిపాలిటీలోనివార్డు నెం.44లో సర్వే అధికారులు ప్రవీణ్, కపిల్‌లు లబ్ధిదారుల వివరాలు సేకరించి, నమోదు చేశారు.



## అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

**ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి**



**ఆసిఫాబాద్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**
అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తానని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. మంగళవారం నార్నూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో స్థానిక అధికా రులతో కలిసి 92 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను పార్టీలకతీతంగా అర్హులైన వారికి అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం నార్నూర్ లోని నాగల్ కొండ గ్రామంలో కల్యాణ మంటపం, రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు.

## ఐసీడీఎస్ కార్యాలయంలో నాగుపాము హల్ చల్



**కాగజ్‌నగర్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**
కాగజ్‌నగర్ పట్టణంలోని ఐసీడీఎస్ కార్యాలయంలో మంగళావరం నాగుపాము హల్‌చల్ చేసింది. ఒక్కసారిగా పామును చూసి కార్యాలయ సిబ్బంది బయటికి పరుగులు తీశారు. స్నేక్ క్యాచర్ సాయి వచ్చి పామును పట్టి తీసుకెళ్లి అడవిలో వదిపిపెట్టారు. దీంతో సిబ్బంది ఊపిరి పిల్చుకున్నారు. ఈ కార్యాలయం అటవీప్రాంతానికి దగ్గరలో ఉండడంతో తరుచూగా పాములు వస్తున్నాయని సిబ్బంది వాపోతున్నారు.

## 'వారిపై చర్యలు తీసుకోండి'

**ఆదిలాబాద్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**
కాంగ్రెస్ పార్లమెంట్ విస్తృతస్థాయి సమావేశం కోసం ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను ఆదిలాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జీ కంది శ్రీనివాస్ రెడ్డి వర్గీయులు చింపివేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు నహీద్ అన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీ సంస్కృతి కాదన్నారు. తమ ఫ్లెక్సీలను చింపేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని అధిష్ఠానాన్ని కోరారు. పోలీస్ స్టేషన్లో సైతం ఫిర్యాదు చేశామని తెలిపారు.










# సందడే.. సందడి




- 3వ రోజు పండుగ వాతావరణంలో కొనసాగిన నిర్మల్ ఉత్సవాలు
- హాజరైన మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, తదితరులు..
- ఉత్సవాలను మరొక రోజు పొడిగిస్తున్నట్లు ప్రకటించిన కలెక్టర్ అభిలాష..

**నిర్మల్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ ఉత్సవాలు 3వ రోజు పండగ వాతావరణంలో ఎంతో ఉత్సాహంగా కొనసాగాయి. ఆదివారం సాయంత్రం ఉత్సవాలకు వేలాదిగా ప్రజలు పాల్గొని స్టాళ్లను, సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. ఉత్సవాలలో పాల్గొన్న మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి  కి జిల్లా కలెక్టర్ స్వాగతం పలికారు. జిల్లాలో నిర్మల్ ఉత్సవాల పేరిట కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని మాజీ మంత్రి కొనియాడారు. ప్రతి ఏటా ఈ కార్యక్రమాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు. విజయవంతంగా ఉత్సవాలను నిర్వహించినందుకు కలెక్టర్ కు అధికారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. నిర్మల్ జిల్లాకు ఎంతో గొప్ప చరిత్ర ఉందని ఇటువంటి కార్యక్రమాల ద్వారా ప్రజలకు చరిత్రను తెలియచెప్పిన వారమవుతామని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అధికారులు, ప్రజాప్రతినిధుల, జిల్లా ప్రజల సమన్వయ కృషితోనే నిర్మల్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని తెలిపారు. ప్రజల ఉత్సాహం కోరిక మేరకు ఈ ఉత్సవాలను మరొక రోజు పొడిగిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. నిర్మల్ జిల్లా చరిత్రను, సాంస్కృతిక వారసత్వాన్ని నేటి తరానికి తెలియజెప్పడానికి నిర్మల్ ఉత్సవాలను నిర్వహించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, ఆర్డీఓ రత్నకల్యాణి, ఇతర అధికారులు, కళాకారులు, విద్యార్థులు, ప్రజలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.







# "గేమ్ ఛేంజర్" కి షాకింగ్ బడ్జెట్ పెట్టారా

ఈ సంక్రాంతి కానుకగా రిలీజ్‌కి వస్తున్న లేటెస్ట్ చిత్రాల్లో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా కియారా అద్వానీ హీరోయిన్‌గా అలాగే అంజలీ మరో బ్యూటిఫుల్ రోల్‌లో నటించిన అవైటెడ్ చిత్రమే 'గేమ్ ఛేంజర్'. రిలీజ్ దగ్గరకి వస్తున్న సమయంలో మరింత హైప్ ఈ చిత్రానికి నెలకొనగా ఈ సినిమాలో పవర్ఫుల్ పాత్ర పోషించిన విలక్షణ నటుడు ఎస్‌జెసూర్య లేటెస్ట్ కామెంట్స్ వైరల్‌గా మారాయి. అయితే తాను కోలీవుడ్ లో ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ గేమ్ ఛేంజర్ సినిమాకి 400 నుంచి 500 కోట్లు బడ్జెట్‌ని దిల్ రాజు పెట్టారని తెలిపారు. దీనితో ఇది విన్న కోలీవుడ్ ఆడియెన్స్ సైతం ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఈ సినిమాలో జరగండి సాంగ్ లీక్ అయ్యినపుడు కొంచెం డిజప్పాయింట్ అయ్యాను కానీ ఆ సాంగ్ థియేటర్స్‌లో మెయిన్‌గా ఐమాక్స్ స్క్రీన్ పై చూస్తే ఆడియెన్స్ పెట్టిన టికెట్ డబ్బులు ఆ ఒక్కసాంగ్‌కే పైసా వసూల్ అనే రేంజ్‌లో ఉంటాయని తాను చెప్పారు. దీనితో తన కామెంట్స్ ఇపుడు వైరల్‌గా మారాయి.



## వెంకీ మరో యంగ్ డైరెక్టర్‌కు
# ఛాన్స్ ఇస్తున్నాడా?

టాలీవుడ్ సీనియర్ హీరోల్లో ఒకరైన విక్టరీ వెంకటేష్ ప్రస్తుతం 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాలో నటిస్తున్నారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం రాబోయే సంక్రాంతి పండక్కి విడుదల కానుంది.

దీని తర్వాత వెంకీ చేయబోయే ప్రాజెక్ట్ ఏంటి? నెక్స్ ఎవరితో వర్క్ చేస్తారు? వంటి విషయాలపై ఇంకా క్లారిటీ రాలేదు. ఆ మధ్య పలువురు దర్శకుల పేర్లు వినిపించాయి కానీ, ఏదీ అధికారికంగా ధృవీకరించబడలేదు. అయితే ఇప్పుడు విమల్ కృష్ణతో వెంకీ ఓ సినిమా చేయడానికి రెడీ అవుతున్నారని టాక్ వినిపిస్తోంది. కెరీర్ ప్రారంభంలో యాక్టర్ గా కొన్ని సినిమాలు చేసిన విమల్ కృష్ణ..

2022లో వచ్చిన 'డీజే టిల్లు' మూవీతో డైరెక్టర్ గా ఇండస్ట్రీకి పరిచయం అయ్యాడు. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ గా నిలిచింది. కానీ 'టిల్లు స్క్వేర్' చిత్రాన్ని డైరెక్ట్ చేయలేదు. ఇతర కమిట్ మెంట్స్ తో బిజీగా ఉండటం వల్లనే విమల్ 'డీజే టిల్లు 2'కి వర్క్ చేయలేకపోయాడని హీరో సిద్ధూ జొన్నలగడ్డ తెలిపారు. అప్పటికే ఓ కథ రెడీ చేసుకున్న యువ దర్శకుడు.. పలువురు హీరోలలకు నేరేషన్ ఇచ్చాడట. అయితే అది చివరికి వెంకటేష్ దగ్గరకు చేరిందని అంటున్నారు. విమల్ కృష్ణ చెప్పిన స్టోరీ నచ్చడంతో, వెంకీ అతనితో వర్క్ చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారట. 'డీజే టిల్లు' తరహాలోనే ఇదొక హిలేరియస్ ఎంటర్‌టైనర్ అని టాక్ నడుస్తోంది. ప్రస్తుతం స్క్రిప్ట్ పనులు జరుగుతున్నాయట. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్ లో చిట్టూరి శ్రీనివాస్ ఈ చిత్రాన్ని నిర్మించే అవకాశం ఉందని అంటున్నారు. 2025 ప్రారంభంలో ఈ చిత్రాన్ని సెట్స్ మీదకు తీసుకెళ్లి, అదే ఏడాది చివర్లో విడుదల చేసే ఆలోచనలో ఉన్నారట. త్వలోనే ఈ ప్రాజెక్ట్ ను అనౌన్స్ చేసి, అన్ని వివరాలు వెల్లడిస్తారని వార్తలు వస్తున్నాయి. వెంకటేష్ ఓవైపు వినోదభరితమైన కుటుంబ కథా చిత్రాలు చేస్తూనే, మరోవైపు యాక్షన్ ఎంటర్టైనర్స్ తో మాస్ ఆడియన్స్ ను మెప్పిస్తూ వస్తున్నారు. ఈ మధ్య కాలంలో తన ఏజ్ కు తగ్గ పాత్రలు ఎంచుకునే ప్రయత్నం చేస్తున్నారు.

ఇందులో భాగంగా యంగ్ డైరెక్టర్ శైలేష్ కొలనుతో 'సైంధవ్' సినిమా చేసారు. ఇది బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ గా నిలిచింది. ఇప్పుడు తన తదుపరి సినిమా కోసం మరో యువ దర్శకుడు విమల్ కృష్ణకు ఛాన్స్ ఇస్తున్నట్లుగా తెలుస్తోంది. ఇదే నిజమైతే ఈసారి ఎలాంటి ఫలితాన్ని అందుకుంటారో చూడాలి. ఇదిలా ఉంటే, 2024 సంక్రాంతికి 'సైంధవ్' సినిమాతో వచ్చిన వెంకీ మామ.. 2025 ఫెస్టివల్ సీజన్ లో 'సంక్రాంతికి వస్తున్నాం' మూవీతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. జనవరి 14వ తేదీన రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఇది యాక్షన్ నేపథ్యంలో సాగే ట్రయాంగిల్ క్రైమ్ ఎంటర్‌టైనర్. ఎక్స్ కాప్, ఎక్సలెంట్ వైఫ్, ఎక్స్ గర్ల్ ఫ్రెండ్ పాత్రల చుట్టూ తిరిగే కథతో రాబోతోంది. ఇందులో మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు, శిరీష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. వచ్చే ఏడాదిలో వెంకటేశ్ నుంచి 'రానా నాయుడు 2' వెబ్ సిరీస్ కూడా వచ్చే అవకాశాలు ఉన్నాయి.



# బొప్పాయి గుజ్జుతో
# ముఖం నిగనిగ..!

- ఎన్నో అద్భుతమైన పోషకాలకు నిలయం బొప్పాయి
- శరీరంలో కొన్ని అవయవాలు బాగా పనిచేసే పదార్థాలు దాని సొంతం
- మన చర్మంపై ఎలాంటి ప్రభావం ఉంటుందనే దానిపై నిపుణుల సూచనలు



(ప్రభాత సమాచారం, హెల్త్ డెస్క్)

బొప్పాయి పండ్లు ఎన్నో అద్భుతమైన పోషకాలను మన శరీరానికి అందిస్తాయి. మన జీర్ణవ్యవస్థకు కూడా ఎంతో మేలు చేస్తాయి. అలాంటిది బొప్పాయి గుజ్జును మన చర్మంపై రాసుకుంటే... అద్భుతమైన ప్రయోజనాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా చర్మాన్ని నిగనిగలాడేలా చేసే ఐదు లక్షణాలు బొప్పాయిలో ఉన్నాయని వివరిస్తున్నారు. ఆరోగ్య నిపుణులు చెప్పిన ఆ ప్రయోజనాలు ఇవిగో...

### మొటిమలను తగ్గిస్తుంది

బొప్పాయిలోని పపైన్ గా పిలిచే ఎంజైమ్ ప్రొటీన్లను ముక్కలు చేసి, చర్మంపై మృత కణాలను తొలగిస్తుంది. చర్మ రంధ్రాలు బాగా తెరుచుకునేలా చేసి..మొటిమలను నియంత్రిస్తుంది.

ముడతలు పడకుండా..బొప్పాయిలో లైకోపీన్ అనే యాంటీ ఆక్సిడెంట్ అధికంగా ఉంటుంది. చర్మంపై బొప్పాయి గుజ్జును రాసుకున్నప్పుడు... ఈ లైకోపీన్ చర్మంలోని ఫ్రీర్యాడికల్స్ ను తొలగించి, ముడతలు పడకుండా చూస్తుంది.

### చర్మం తడి ఆరిపోకుండా..

బొప్పాయిలో నీటి శాతం ఎక్కువ. తరచూ బొప్పాయి గుజ్జు లేదా రసంతో చర్మంపై మసాజ్ చేయడం వల్ల..తడి ఆరిపోకుండా, నిగనిగలాడుతూ ఉంటుంది.

### చర్మం మెరిసేలా చేస్తుంది

బొప్పాయి గుజ్జుతో మర్దన చేసినప్పుడు... చర్మంపై వ్యర్థాలను తొలగించి, స్వేద రంధ్రాలను శుభ్రం చేస్తుంది. చర్మం లోపలి పొరల వరకు కూడా ప్రభావం చూపించి మెరుపును తెస్తుంది.

### ముఖంపై వెంట్రుకలను తొలగిస్తుంది

మహిళలకు ముఖంపై ఉండే సన్నని వెంట్రుకలను బొప్పాయి తొలగిస్తుంది. బొప్పాయిలోని కొన్ని రకాల ఎంజైములు... సన్నని వెంట్రుకల కుదుళ్లను బలహీనం చేస్తాయి. తిరిగి వెంట్రుకలు పెరగకుండా చూస్తాయి.

## బికినీ కంటే
## ఘాటైన సొగసులతో
# పూనమ్ స్టిల్స్



పూనమ్ బాజ్వా ఎప్పటికప్పుడు తన గ్లామర్‌తో సోషల్ మీడియాను హీటెక్కిస్తూనే ఉంది. తాజాగా ఆమె పోస్ట్ చేసిన గ్లామర్ ఫోటోలు నెటిజన్లను ఉర్రూతలూగిస్తున్నాయి. గోవా వెకేషన్‌లో 'గో డైరిస్' ట్యాగ్‌తో ఆమె షేర్ చేసిన ఈ ఫోటోల్లో తెల్లని జాకెట్, రేట్ టాప్, షార్ట్‌తో సింపుల్‌గా స్టన్నింగ్ లుక్‌లో మెరిసిపోయింది. పూలు అలంకరించిన ఆమె కర్లీ హెయిర్, కూలింగ్ గ్లాసెస్‌తో ఏదో ప్రత్యేకమైన లుక్‌లో ఉంది. పూనమ్ బాజ్వా తన కెరీర్‌ను మోడల్‌గా ప్రారంభించి, తన అందం, అభినయంతో చాలా తక్కువ సమయంలోనే ఇండస్ట్రీలో గుర్తింపు పొందింది. 2005లో 'మొదటి సినిమా' ద్వారా తెలుగు పరిశ్రమలో అడుగుపెట్టింది. ఆ తర్వాత నాగార్జునతో కలిసి నటించిన 'బాస్' సినిమా ఆమెకు మరింత గుర్తింపు తెచ్చింది. తెలుగు, తమిళ, మలయాళం, కన్నడ భాషల్లో వరుస అవకాశాలు అందుకున్న పూనమ్, ఎక్కువగా రోమాంటిక్, ఫ్యామిలీ జానర్ చిత్రాలలో నటించి ప్రేక్షకులను మెప్పించింది. పూనమ్ కు నటిగా కంటే ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్‌ను తెచ్చిపెట్టింది తన గ్లామర్. 'పరుగు' సినిమాలోని హీరోయిన్ సిస్టర్ పాత్రలో కనిపించి ప్రేక్షకుల నుంచి మంచి పేరును పొందింది. కానీ, బిగ్ సక్సెస్ లు లేకపోవడం వల్ల ఆమె కథానాయకిగా కొనసాగడానికి సాధ్యం కాలేదు. అయినా సరే, తన ప్రత్యేక నటన, అందంతో టాలీవుడ్, కోలీవుడ్, కన్నడ పరిశ్రమల్లో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును పొందింది.పూనమ్ బాజ్వా అందంతోనే ప్రతీసారి కొత్తగా కనిపిస్తోంది. ఆమె లోని నేచురల్ బ్యూటీకి ప్రత్యేకమైన ఆకర్షణ ఉంది. 40 ఏళ్లకు దగ్గరవుతున్నా, ఆమె ఫిట్నెస్, గ్లామర్‌తో నేటి యంగ్ హీరోయిన్లకు పోటీగా నిలుస్తోంది. తన నవ్వుతోనే ప్రేక్షకులను కట్టిపడేస్తున్న పూనమ్, ప్రస్తుతం సోషల్ మీడియా ఫోటోషూట్ల ద్వారా మరోసారి తన అందాన్ని చూపిస్తోంది. సినిమాల్లో పెద్దగా అవకాశాలు లేకున్నా, తన గ్లామర్, ఫోటోషూట్ల ద్వారా ప్రేక్షకులకు చేరువ అవుతూ పూనమ్ బాజ్వా తన ప్రత్యేకతను కొనసాగిస్తోంది.

# కరంజీలో పులి సంచారం

పాదముద్రలు గుర్తించిన అటవీశాఖ అధికారులు
మూడు ప్రత్యేక బృందాలతో గాలింపు
పరిసర గ్రామాల్లో భయాందోళన

**ఆదిలాబాద్ (జైనథ్), జనవరి 7 (ప్రభాత సమాచారం)**

జైనథ్ మండలంలోని కరంజి(కే)గ్రామంలో పులి సంచారం భయాందోళనకు గురిచేస్తోంది. పంట చేలకు వెళ్లిన రైతులు పులి పాదముద్రలు గమనించి అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. మంగళవారం అధికారులు ఆ గ్రామానికి చేరుకుని పాదముద్రలను గుర్తించి పులి కదలికలను నిర్ధారించారు. మహారాష్ట్రలోని పాంఢ్రకవడ డివిజన్ జామిని రేంజ్ నుంచి పెన్‌గంగ దాటి రూంజ్‌లోకి వచ్చిందని, కరంజి ప్రాంతంలో సంచరిస్తున్నట్లుగా అనుమానిస్తున్నారు. పెన్ గంగ పరీవాహక ప్రాంతంలో పోలీసులు, గ్రామస్తులు, అటవీ శాఖ అధికారులు పులి జాడ కోసం అన్వేషించారు. పులిని గుర్తించేందుకు ఒక్కో బృందంలో ఐదుగురు చొప్పున మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు ఫారెస్ట్ రేంజ్ అధికారి గులాబ్సింగ్ తెలిపారు. ప్రజలు ఎలాంటి భయాందోళనకు గురికావద్దన్నారు. తప్పుడు పుకార్లు నమ్మవద్దని పాదముద్రలు గానీ, పులి కదలికలు కానీ గమనించినట్లైతే వెంటనే అటవీ శాఖ అధికారులు, పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సూర్యాస్తమయం తర్వాత పంట చేలో ఉండవద్దని, ఒంటరిగా చేలకు వెళ్లవద్దని సూచించారు. పంట పొలాల్లోకి వెళ్లేటప్పుడు చప్పుడు చేసుకుంటూ గుంపులుగా వెళ్లాలన్నారు. పులి కనిపిస్తే అటవీ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. జైనథ్ సీఐ సాయినాథ్‌తో పాటు ఏఎస్ఐ ఆత్మారాం, అటవీ శాఖ అధికారులు, ఉద్యోగులు నాగోరావు, రాజేందర్, ఆర్.గులాబ్సింగ్, మనోరంజనీ, ప్రవీణ్, సంతోష్, సాయికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.





## ఇష్టపడి చదివితే ఫలితాలు

**బేల, జనవరి 7 (ప్రభాత సమాచారం)**

విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ జాదవ్ వసంత్రావు అన్నారు. మండల కేంద్రంలోని ఎస్టీ బాలుర, చంపెల్లి ఎస్టీ బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. సరుకుల నిల్వతో పాటు వంట గదులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. సిలబస్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి విద్యార్థులను వార్షిక పరీక్షలకు సంసిద్ధం చేయాలని హెచ్ఎం నీలకంఠ, శ్రీనివాస్కు సూచించారు. ఆయన వెంట వార్డెన్ శేషారావు, ఉపాధ్యాయులు ఉన్నారు.

## బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి



**ఆదిలాబాద్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**

కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోకల నరేశ్ కుమార్ డిమాండ్ చేశారు. బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని కోరుతూ మంగళవారం ఆదిలాబాద్ అదనపు కలెక్టర్ శ్యామలాదేవికి వినతి పత్రం అందజేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు.

## చదువుతోనే ఆదివాసీల అభివృద్ధి

**ఆసిఫాబాద్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**

చదువుతోనే ఆదివాసీల అభివృద్ధి సాధ్యమని ఏఎస్పీ చిత్తరంజన్ అన్నారు. రెబ్బెన మండలం సోనాపూర్ కొలాంగూడలో మంగళవారం పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా మహిళలు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఆదివాసీలు చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపి, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. యువత ప్రధానంగా మాదక ద్రవ్యాలు, చెడు వ్యసనాల బారిన పడకుండా చదువుపై దృష్టి సారించాలన్నారు. దళారుల మాయమాటలు నమ్మి మోసపోకుండా రైతులు గంజాయి పండించటం, సేవించడం, అమ్మడం వాటికి దూరంగా ఉండాలన్నారు. పొలాల్లో అక్రమంగా విద్యుత్ తీగలు చేయొద్దన్నారు. రెబ్బెన సీఐ బుద్దె స్వామి, ఎస్సై డి.చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగులకు వైద్య పరీక్షలు

**ఆదిలాబాద్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**

నిక్షయ శివిర్ క్యాంపెయిన్‌లో భాగంగా సోమవారం ఆదిలాబాద్ కలెక్టరేట్ ఉద్యోగులకు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని కలెక్టర్ రాజార్షిషా పర్యవేక్షించారు. ఉద్యోగులకు క్షయ వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న తీరును వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. డిఎం హెచ్ఓ నరేందర్ రాథోడ్, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, జిల్లా టీబీ నియంత్రణ అధికారి సుమలత తదితరులున్నారు.



# ఆదివాసీ గ్రామాల్లో కులదేవత ఉత్సవాలు



**ఇంద్రవెల్లి, జనవరి 7 (ప్రభాత సమాచారం)**

పుష్యమాసాన్ని పురస్కరించుకుని మండలంలోని ఆదివాసీ గ్రామాల్లో జంగుబాయి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. నెలవంకకు మొక్కిన కొలాం ఆదివాసీలు వారం రోజుల పాటు తమ వంశీయులు ఉన్న గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. పెర్సపేన్(పెద్దదేవుడు), జంగుబాయి దేవతలున్న గ్రామాలకు వెళ్లి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం పాటగూడ కొలాం ఆదివాసీలు (కుడ్మ వంశీయులు) జంగుబాయి దేవత ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు. ప్రత్యేక పూజలు చేసిన అనంతరం సంప్రదాయ వాయిద్యాలతో పుణ్య(గంగా)స్నానం కోసం కెరమెరి మండలంలోని జంగుబాయి ఆలయానికి బయలుదేరి వెళ్లారు. బుధవారం రాత్రి గ్రామానికి చేరుకుని జంగుబాయికి మహా పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జంగుబాయి పూజారి కుడ్మ బాపురావ్, గ్రామ పెద్దలు కొడప లక్ష్మణ్, కుడ్మ రాజు, టేకం లేత, కుడ్మ రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## వన్యప్రాణుల వేటగాళ్ల పట్టివేత



**మంచిర్యాల, జనవరి 7 (ప్రభాత సమాచారం)**

హాజీపూర్ మండల పరిధిలోని అటవీ శివారు ప్రాంతాల్లో వన్యప్రాణులను వేటాడే ముఠాను మంగళవారం పట్టుకున్నట్లు లక్సెట్టిపేట అటవీ రేంజ్ అధికారి అత్త సుభాశ్ తెలిపారు. టీకానపల్లికి చెందిన జాడి రాజలింగు, ఇరగడ్డ సాగర్, బుద్ధిపల్లికి చెందిన జాడి వినోద్, దుర్గం ప్రశాంత్, దుర్గం రాములు జాడి రాజలింగుకు చెందిన పత్తి చేనులో ఉన్న విద్యుత్ లైన్ ద్వారా సమీప అటవీ ప్రాంతంలో సంచరించే వన్యప్రాణులను వేటాడేందుకు రెండు కిలోమీటర్ల వరకు బైండింగ్ వైర్ వేశారు. ఈ నెల 3న అటవీ అధికారులు గమనించి ఐదుగురిని అదుపులోకి తీసుకుని లక్సెట్టిపేట అటవీ రేంజ్ కార్యాలయానికి తరలించారు. విచారణలో నేరం అంగీకరించడంతో వైల్డ్ లైఫ్ సంరక్షణ చట్టం 1972 ప్రకారం కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

# కేంద్ర రైల్వే మంత్రిని కలిసిన 'ఏలేటి'



**నిర్మల్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**

ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఆర్మూర్-నిర్మల్-ఆదిలాబాద్ రైల్వేలైన్ నిర్మాణ పనులు చేపట్టాలని బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీవైష్ణవ్కు కోరారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్‌తో కలిసి కేంద్ర రైల్వేమంత్రిని ఢిల్లీలో మంగళవారం కలిశారు. రాష్ట్రంలో చేపడుతున్న నూతన రైల్వేలైన్ విస్తరణ పనులపై చర్చించారు. నిర్మల్ జిల్లా ప్రజల చిరకాల కోరికగా ఉన్న రైల్వేలైన్ నిర్మాణాన్ని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించి, రైల్వేలైన్ నిర్మాణానికి హామీ ఇచ్చారు. ఈ మేరకు కేంద్రమంత్రి అశ్వినీవైష్ణవ్కు జిల్లా బీజేపీ నేతలు కృతజ్ఞతలు తెలిపారు.

## రేపటి నుంచి తెలంగాణ స్థాయి (సాత్‌న్) అండర్-13 బాలికల ఫుట్‌బాల్ పోటీలు



**రామకృష్ణాపూర్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని సింగరేణి ఠాగూర్ స్టేడియంలో ఈ నెల 9 నుంచి తెలంగాణ స్థాయి (సాత్‌న్)అండర్-13 బాలికల ఫుట్‌బాల్ చాంపియన్ షిప్ పోటీలు జరుగనున్నాయి. ఖేలో ఇండియా పోటీలలో భాగంగా ఐదు రోజులపాటు లీగ్ పద్దతిలో నిర్వహించనున్న ఈ పోటీల్లో మొత్తం ఏడు జిల్లాల జట్లు పాల్గొననున్నట్లు ఉమ్మడి జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పిన్నింటి రఘునాథ్ రెడ్డి తెలిపారు. పోటీల నిర్వహణకు సింగరేణి యాజమాన్యంతో పాటు క్యాతనపల్లి మున్సిపాలిటీ పాలకవర్గం సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఏర్పాట్లను మంగళవారం మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు, ఏఈ అచ్యుత్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు రాజు పరిశీలించారు.

## దాడికి పాల్పడ్డ జూనియర్ అసిస్టెంట్‌పై కేసు నమోదు

**నిర్మల్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**

ప్రధానోపాధ్యాయుడిపై దాడికి పాల్పడిన జూనియర్ అసిస్టెంట్పై కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై లింబాద్రి తెలిపారు. జిల్లా కేంద్రంలోని మంజులాపూర్‌కు చెందిన ఉపాధ్యాయుడు నాకిడి బక్కన్న గత ఆగస్టులో అనారోగ్యంతో మృతి చెందాడు. అతనికి సంబంధించిన పెండింగ్ బిల్లుల గురించి జూనియర్ అసిస్టెంట్గా పని చేస్తున్న అతని కుమారుడు నాకిడి ఆదిత్య మంగళవారం వెంగాపేట్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గజ్జరం వద్దకు వెళ్లి ఆరా తీశాడు. ఆ సమయంలో కరెంటు లేకపోవడంతో బయట చేయించుకోమని హెచ్ఎం బదులిచ్చాడు. బయటకు వెళ్లి న ఆదిత్య తిరిగి మధ్యాహ్నం పాఠశాలకు వెళ్లి తన తండ్రికి సంబంధించిన పెండింగ్ బిల్లులు ఎందుకు చేయడం లేదని అతనితో గొడవపడి, కర్రతో గాయపరిచాడు. ప్రధానోపాధ్యాయుడు గజ్జరం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఆదిత్యపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.



## జంగుబాయి ఉత్సవాలకు
# నిధులు కేటాయించండి
### సీఎంను కలిసిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, సోయం, సక్కు, విశ్వ ప్రసాద్

**ఉట్నూర్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, మాజీ ఎంపీ సోయం బాపూరావు, ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, ఆసిఫాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలు సమస్యలను సీఎం దృష్టికి తీసుకొచ్చారు. జంగుబాయి ఉత్సవాలకు నిధులు కేటాయించాలని కోరారు. నెల రోజుల పాటు జరిగే జంగు బాయి ఉత్సవాలకు సుదూర ప్రాంతాల నుంచి భక్తులు వస్తారని తెలిపారు. భక్తులకు ఇబ్బంది కలుగకుండా ఏర్పాట్ల కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు. టైగర్ జోన్ పరిధిలో అటవీ అధికారులు చెక్ పోస్టుల వద్ద రాత్రి 9.00గంటల నుంచి చిన్న వాహనాలను నిలిపి వేస్తుండం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన సీఎం రాత్రి వేళల్లో వాహనాలు నిలిపి వేయకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఖానాపూర్, ఆసిఫాబాద్ నియోజకవర్గాల్లో అభివృద్ధి పనుల కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని సీఎంను కోరారు. దీనికి సీఎం సానుకూలంగా స్పందించారు.



## విద్యార్థులు చదువుతో పాటు
# క్రీడల్లో రాణించాలి
### ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఆసిఫాబాద్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**
విద్యార్థులు చదువుతో పాటు క్రీడారంగంలో రాణించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలికల ఆదర్శ క్రీడా పాఠశాల మైదానంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వసతి గృహాల ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ విద్యార్థులకు నిర్వహిస్తున్న క్రీడా పోటీలను క్రీడాజ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న పోటీలలో భాగంగా ప్రైవేట్ అథ్లెటిక్, వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో విభాగాలలో వసతి గృహాల ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ విద్యార్థులకు పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి పోటీలలో మెరుగైన ప్రతిభ కనబరచాలని తెలిపారు. క్రీడలతో స్నేహభావం, గెలుపు ఓటములను సమానంగా తీసుకోవడం, ఏకాగ్రత పెరుగుతుందని, శారీరక ఆరోగ్యం, మానసిక ఉల్లాసం కలుగుతాయని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడారంగంలో రాణించాలని, క్రీడలతో క్రమశిక్షణ అలవడుతుందని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను రాష్ట్రస్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందని, విద్యార్థులు రాష్ట్రస్థాయిలో క్రీడా నైపుణ్యత ప్రదర్శించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి సజీవన్, గిరిజన సంక్షేమ క్రీడల అధికారి మీనారెడ్డి, వసతి గృహాల సంక్షేమ అధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## అదనపు గదుల నిర్మాణానికి
# భూమి పూజ చేసిన ఎంపీ, ఎమ్మెల్యే

**బేల, జనవరి 7 (ప్రభాత సమాచారం)**
ఆదివాసీ పిల్లలు చదువుతున్న పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఆదిలాబాద్ ఎంపీ నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. మంగళవారం బేల మండలంలోని దేవజీగూడ, సదాల్ పూర్, సైద్పూర్ గ్రామాల్లో ఆశ్రమ పాఠశాలలో రూ.1.50 కోట్లతో అదనపు గదుల నిర్మాణానికి, అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. ఆదివాసులు చదువుల్లో రాణించాలని సూచించారు. వారి వెంట బీజేపీ నాయకులు తదితరులున్నారు.



## కార్యకర్తలు, నాయకులు
# ఐక్యమత్యంతో పని చేయాలి
### కష్టపడి పనిచేసిన వారికే పార్టీలో గుర్తింపు - గ్రూపు తగాదాలను పక్కనపెట్టి పార్టీ కోసం పని చేయాలి
### టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ - వేంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

**ఆదిలాబాద్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కొంత బలహీనంగా ఉందని.. అందుకు కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా ఐకమత్యంతో పార్టీ అభ్యున్నతికి పనిచేయాలని టీపీసీసీ అధ్యక్షుడు బి మహేష్ కుమార్ గౌడ్ సూచించారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన పార్లమెంట్ విస్తృతస్థాయి సమావేశానికి వచ్చిన ఆయన మంగళవారం ఆదిలా బాద్ జిల్లా కేంద్రంలోని పురాతన మార్వాడి ధర్మశాల లోని శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని ఏఐసీసీ ఇంచార్జి దీపాదాస్ మున్షీ, కార్యదర్శి విశ్వనాథ్ పెరుమాళ్, ప్రోటోకాల్ చైర్మన్ వేణుగోపాల్ లతో కలిసి దర్శించుకు న్నారు. ఆదిలాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మావల లోని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి నివాసానికి వారినీ వారి కుటుంబ సభ్యులు,పార్టీ శ్రేణులతో కలిసి అతిథులను ఘనంగా సన్మానించారు. అనంతరం జిల్లాలోని రాజకీయాలలు, పలు సమ స్యలపై చర్చించారు. ఈ సందర్భంగా రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. కష్టపడి పనిచేసిన



వారికి గుర్తింపు ఉంటుందని.. గ్రూపు తగాదాలను, పక్కనపెట్టి పార్టీ కోసం పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విట్టల్, కరీంనగర్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేష్, మాజీ మంత్రి వేణుగోపాల చారి, జీసీసీ చైర్మన్ కొట్నాక తిరుపతి, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జి ఆత్రం సుగుణ,నియోజకవర్గ ఇంచార్జిలు ఆడే గజేందర్, కంది శ్రీనివాస్ రెడ్డి, శ్యామ్ నాయక్, తలమడుగు మాజీ జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి, ఉమ్మడి జిల్లా నేతలు తదితరులు ఉన్నారు.



## ఎయిర్ ఫోర్స్‌లో అవకాశాన్ని యువత
# సద్వినియోగం చేసుకోవాలి
### ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**
దేశసేవ చేయడంలో భారత వైమానిక దళంలో చేరేందుకు కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. భారత వాయుసేనలో అగ్నివీర్ వాయుగా చేరేందుకు ఈ నెల 7 నుంచి 27వ తేది వరకు ఆన్లైన్ లో దరఖాస్తులపై మంగళవారం ఎస్టీయూ భవనంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దీనికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై పలు సూచనలు చేశారు. అంతకుముందు రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా రవాణ శాఖ అధ్వర్యంలో విద్యార్థులతో రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ.. నేవీలో చేరేందుకు ఓ మంచి అవకాశం ఉందన్నారు. టెక్నికల్‌తో పాటు నాన్ టెక్నికల్ కోర్సుల్లో ఉద్యోగాలున్నాయన్నారు. ఆన్లైన్ ద్వారా ఏ విధంగా దరఖాస్తులు చేసుకోవాలి, ఏ విధంగా పరీక్షలకు సన్నద్ధం కావాలో అవగాహన కల్పిస్తున్నారన్నారు. విద్యార్థులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ భారత సైన్యంలో చేరి దేశ చేయాలన్నారు. నైపుణ్యాలను బట్టి ఉద్యోగాలున్నాయని వాటి గురించి తెలుసుకోవాలన్నారు. భారత వాయుసేనలో అగ్నివీర్ వాయుగా చేరేందుకు 2005 జనవరి 1 నుంచి 2008 జులై 1 మధ్య జన్మించిన వారు అర్హులని తెలిపారు. జిల్లా సైనిక సంక్షేమ అధికారి వేంకటేశ్వర్లు, సెలక్టర్ సెంటర్ సెర్జియంట్ ఎస్ఈ జట్, కార్పోరల్ ఎన్.సందీప్, మాజీ సైనికుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు శంకర్ దాస్, మెజర్ డాక్టర్ కరుణకర్, క్యాప్టెన్ మజర్ హుస్సేన్, న్యాయవాది విశ్వనాథ్, ఎంవీఐ శ్రీనివాస్ పాల్గొన్నారు.

